సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి: 17 | సంచిక: 131

పేజీలు: 08 | వెల: రూ.2:00

హైదరాబాద్ | శనివారం 09 మే 2026

Published from Hyderabad, Vijayawada.

## తెలంగాణలో వైభవంగా రైతు వారోత్సవాలు

### రైతు సంక్షేమం,ఆధునిక వ్యవసాయ అభివృద్ధే లక్ష్యం

### నేడు చెరువుల్లో కంపచెట్ల తొలగింపు కార్యక్రమం

హైదరాబాద్,మే8(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, మే 4 నుండి 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'రైతు వారం' కార్యక్రమాలు ఘన విజయవంతంగా కొనసాగుతున్నాయి. వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖల సమన్వయంతో రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, శాస్త్రీయ వ్యవసాయం, మార్కెటింగ్, యాంత్రీకరణ, పశుసంవర్ధక మరియు నీటిపారుదల అంశాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. మే 4న వికారాబాద్ జిల్లా తాండూరులో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు వారం కార్యక్రమాలను ప్రారంభించారు, సేంద్రియ రైతులు పండించిన పంటల ఉత్పత్తులను క్రయవిక్రయాల కోసం తెలంగాణ రాష్ట్ర మిగతా 5 లో..



## 13న పుదుచ్చేరి సీఎంగా రంగస్వామి ప్రమాణం

చెన్నై,మే8(సాక్ష్యం): పుదుచ్చేరి ఎన్నార్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్.రంగసామి ముఖ్యమంత్రిగా ఈనెల 13న ప్రమాణస్వీకారం చేయనున్నారు. 30 సీట్లు ఉన్న పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో 18 స్థానాలు గెలుచుకుని ఎన్డీయే కూటమి విజయం మిగతా 2 లో..



## కేరళం సిఎం రేసులో కేసీ వేణుగోపాల్

### పార్టీ అధ్యక్షుడికి పరిశీలకుల నివేదిక

న్యూఢిల్లీ,మే8(సాక్ష్యం): కేరళంలో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి విజయం సాధించడంతో ముఖ్యమంత్రి ఎంపికకు కసరత్తు మిగతా 2 లో..



## దేశమంతా కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించుకుంది

### తెలంగాణ మాత్రం నెత్తిన పెట్టుకుంది

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రాజన్న సిరిసిల్ల,మే8(సాక్ష్యం): దేశమంతా కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ మిగతా 2 లో..



# కృష్ణానదీ జలాలతో కొడంగల్ భూములు తడవాలి

- దేశం గర్వించేలా కొడంగల్ అభివృద్ధి
- కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తా
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యా
- 430 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన
- మహలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం
- కొండంగల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కొడంగల్,మే8(సాక్ష్యం): దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామని ఉద్ఘాటించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతున్నామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. మిగతా 5 లో..

## మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి మా బాధ్యత

- పాత ఆటోలను రెట్రో ఫిట్టింగ్‌తో ఎలక్ట్రిక్‌గా మారుస్తాం
- సర్ కుట్రలను మనమంతా కలసికట్టుగా ఎదుర్కోవాలి
- హజ్ యాత్రికుల బస్సులకు సీఎం రేవంత్ పచ్చజెండా



హైదరాబాద్,మే8(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నాంపల్లిలో హజ్ యాత్రికుల బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ.. మైనారిటీల వాటాను వారికి అందించడంలో ప్రభుత్వం వెనకడుగు వేయబోదని హామీ ఇచ్చారు. గత ఏడాది హజ్ మిగతా 5 లో..

# ఉత్కంఠకు తెర



- నేడు సీఎంగా విజయ్ ప్రమాణం
- మద్దతుల లేఖలతో గవర్నర్‌తో మరోమారు భేటీ
- ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌కు గవర్నర్ అనుమతి
- 11 గంటలకు నెహ్రూ స్టేడియంలో ప్రమాణ కార్యక్రమం
- కాంగ్రెస్, లెఫ్ట్ తదితర పార్టీల మద్దతు లేఖలు సమర్పణ
- టీవీకే కూటమి బలం 120కి చేరిక.. మద్దతుపై అనేక మెలికలు

చెన్నై,మే8(సాక్ష్యం): తమిళనాట ఉత్కంఠకు తెరపడింది. టివికె అధినేత విజయ్ నేడు సిఎంగా ప్రమాణం చేయబోతున్నారు. వివిధ పార్టీల మద్దతు లేఖలు గవర్నర్‌కు సమర్పించడంతో ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యింది. తమిళనాడులో ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన విజయ్ సారథ్యంలోని టీవీకే తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది. మెజారిటీకి అవసరమైన సంఖ్యాబలంతో గవర్నర్ ఆర్వీ అర్లేకర్‌ను విజయ్ రాజ్ భవన్‌లో శుక్రవారం సాయంత్రం కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖను ఆయనకు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించారు. మరోవైపు కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. శనివారం మిగతా 2 లో..



# తొలిదశకు గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్,మే8(సాక్ష్యం): మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టును మొత్తం 55 కిలోమీటర్ల మేర 5 దశల్లో అభివృద్ధి చేపట్టనున్నారు. ఫేజ్-1కు 7,055 కోట్ల రూపాయల వ్యయం అంచనా వేశారు. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధుల కోసం సాంకేతిక, ఆర్థిక చర్చలు పూర్తి అయ్యాయి. ప్రజా భవన్‌లో మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టుపై కేబినెట్ సబ్ కమిటీ మిగతా 5 లో..

- మూసీ తొలిదశ పనులకు 7,055 కోట్లు
- హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు
- పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశం
- ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ద్వారా నిధులు
- కేబినెట్ సబ్‌కమిటీ భేటీలో మంత్రులు నిర్ణయం
- మూసీ ప్రక్షాళన సామాజిక బాధ్యత
- మూసీతో నగరరూపు రేఖలు మారుతాయి
- స్వచ్ఛమైన వాతావరణం ఏర్పడుతుంది
- అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నాం
- ప్రజల్లో ఉన్న అనుమానాలు నివృత్తి చేయండి
- జనంలో విశ్వసనీయత కల్పించేలా కార్యాచరణ
- ఉన్న నిర్మాణాలపై తక్కువ ప్రభావం పడేలా అలైన్‌మెంట్
- కేబినెట్ సబ్‌కమిటీ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి

## తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి

- బెంగాల్ రాజకీయాల్లో బీజేపీ శకం
- శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక
- అమిత్ షా సమక్షంలో ఎమ్మెల్యేల భేటీ
- నేడు సీఎంగా సువేందు ప్రమాణ కార్యక్రమం
- మోడీ, అమిత్ షా, తదితర దిగ్గజాలు హాజరు



కోల్‌కతా,మే8(సాక్ష్యం): పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది. రాష్ట్రంలో తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి పగ్గాలు చేపట్టనున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని బిశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో జరిగిన బీజేపీ శాసన సభా పక్ష సమావేశంలో సువేందు అధికారిని శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఉదయం 11:00 గంటలకు కోల్‌కతాలోని చరిత్రాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ నేతలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. పాలనలో సమతుల్యత కోసం ఇద్దరు ఉపముఖ్యమంత్రులను నియమించాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ఒక డిప్యూటీ సీఎం పదవిని మహిళా నేత మిగతా 2 లో..

## ప్రాణహితపై ప్రధానికి వివరించండి

- వికసిత భారత్‌లో ప్రాజెక్టును పరిశీలించండి
- బీజేపీ ప్రజాప్రతినిధులు మోడీకి వివరించాలి
- ప్రాజెక్టుకు కేంద్రం సంపూర్ణ సహకారం ఇవ్వాలి
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టును పరిశీలించిన మంత్రులు



కొమురం భీం,మే8(సాక్ష్యం): ప్రాణహిత ప్రాజెక్ట్ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత బ్యారేజీ నిర్మాణ స్థలాన్ని మంత్రులు జూపల్లి కృష్ణారావు, మిగతా 3 లో..

# సంపాదకీయం

## మ్యాజిక్ ఫిగర్ లేకపోవడం గవర్నర్ తప్పా?

రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, చట్టాలు, శాసనసభ, లోక్‌సభ అంటే తెలియని వారంతా..ఇప్పుడు చట్టసభలకు ఎన్నికవుతున్నారు. భారత ప్రజాస్వామ్యంలో ఉన్న వెసలుబాటు కారణంగా ఎవ్వరైనా చట్టసభలకు ఎన్నిక కావచ్చు. ఎన్నికయ్యాక అయినా చట్టాలు, రాజ్యాంగ గురించి తెలుసుకుంటే బాగుండేది. కానీ అలా జరగడం లేదు. డబ్బులు, పలుకుబడి, మందబలం ఉంటే ప్రజాప్రతినిధులు అవుతున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే ఏమీ తెలియకుండా బయట ఉండేవారు చట్టాల గురించి, రాజ్యాంగం గురించి మాట్లాడేస్తున్నారు. తమిళనాడు విషయంలో ఇదే జరుగుతోంది. టివికె పార్టీ పార్టీ పెట్టి,108 సీట్లు నెగ్గి, అత్యధిక మెజార్టీ సీట్లతో విజయ్ ముందున్నారు. ఆయన ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే 118 సీట్లు ఉండాలి. కేవలం అందరికన్నా మెజార్టీ సాధిస్తే లేదా అతిపెద్ద పార్టీగా అవతరిస్తే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని రూల్ ఏమీ లేదు. 118 సీట్లకు సంబంధించి మద్దతు పత్రాలను సమర్పించాలని గవర్నర్ విశ్వనాథ్ కర్లేకర్ కోరడంలో కూడా వింతేమీ లేదు. మద్దతు ఉందని తెలిస్తే తప్పకుండా ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించాల్సిందే. అలా కాకుండా అతిపెద్ద పార్టీగా గెలిచాం కనుక ప్రభుత్వ ఏర్పాటుకు పిలవాలని గవర్నర్‌ను డిమాండ్ చేయడం సరికాదు. అలాగే గవర్నర్‌ను నిందించడం అంతకన్నా సరికాదు. అందుకే చట్టం, రాజ్యాగం తెలియని నటులు ప్రకాశ్ రాజ్, విశాల్, కాంగ్రెస్ నేతలు గవర్నర్ తీరును తప్పు పడుతున్నారు. వీరంతా బిజెపి వ్యతిరేకులు కనుక గవర్నర్‌ను తప్పు పడుతున్నారు. గతంలో అనేక రాష్ట్రాల్లో ఇలా మద్దతు ఉన్నా లేకున్నా ప్రభుత్వాల ఏర్పాటుకు పిలిచి, బొక్కబోర్లా పడ్డ సంఘటనలు ఉన్నాయి. అలాగే హార్స్ ట్రేడింగ్ జరగడం చూశాం. కాబట్టి గవర్నర్ అనుసరించిన విధానమే రాజ్యాంగబద్దం. అందుకే ఎన్నికల ఫలితాలు వచ్చి ఐదు రోజులు కావస్తున్నా.. వ్యవహారం ముందుకు కదలడం లేదు. టివికె అధినేత విజయ్‌కు మద్దతు ఇచ్చే వారు లేఖలు సమర్పించి ఉంటే ఈ పంచాయితీ రాదు. తమిళనాడు రాజకీయం రసకందాయంలో పడడానికి హంగ్ ఏర్పడడమే ప్రధాన కారణం. అలాగే గట్టిగా ఏ ఒక్క పార్టీ కూడా మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించలేదు. ఐదు సీట్లు కాంగ్రెస్ మాత్రమే ప్రకటించింది. అదికూడా మద్దతు లేఖ సమర్పించలేదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఏ ఒక్క పార్టీ, కూటమికి మెజారిటీ రాకపోవడంతో ప్రభుత్వ ఏర్పాటులో ప్రతిష్టంభన ఏర్పడింది. దీనికి గవర్నర్ తప్పు కాదు.ఆయన బిజెపి మనిషి కనుక ఇలా చేశారని అనేవాళ్లు మూర్ఖులు తప్ప మరొకరు కాదు. 234 సీట్లున్న తమిళనాడు అసెంబ్లీలో సినీ హీరో విజయ్ నేతృత్వంలోని టీవీకే 108 స్థానాల్లో గెలిచి మెజారిటీకి కాస్తా దూరంలో నిలిచి పోయారు. స్టాలిన్ నాయకత్వం లోని డీఎంకే కూటమి 73 స్థానాలకు పరిమితం కాగా, పళనిస్వామి నేతృత్వంలోని అన్నా డీఎంకే కూటమి 53 స్థానాలు గెలుచుకున్నది. ఈ మూడింటిలో ఏవో రెండు పార్టీలు కలిస్తే తప్ప ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం లేదు. ఎవరికి వారే భీష్మించుకొని కూర్చోవడంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటు ఆగిపోయింది. గవర్నర్‌ను విజయ్ సంప్రదించినా ఫలితం దక్కలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించా లంటే మ్యాజిక్ ఫిగర్ సభ్యుల మద్దతు తప్పనిసరి అని గవర్నర్ స్పష్టంచేశారు. దీంతో తమిళనాడులో సీఎం పీఠం ఎవరిది అనే తీవ్ర ఉత్కంఠ దేశవ్యాప్తంగా నెలకొన్నది. బీహార్‌లో 2005 ఎన్నికల్లో జేడీయూ, ఆర్జేడీ, ఎల్‌జేపీలో ఏ పార్టీ కూడా మ్యాజిక్ ఫిగర్ దాటలేదు. దీంతో అక్కడ ప్రభుత్వ ఏర్పాటులో ప్రతిష్టంభన నెలకొన్నది. తాము ఎవరికీ మద్దతిచ్చేది లేదని మూడు పార్టీల నేతలు భీష్మించుకున్నారు. విధి లేని పరిస్థితుల్లో గవర్నర్ బూటాసింగ్ రాష్ట్రపతి పాలనకు సిఫారసు చేశారు. అసెంబ్లీ రద్దు చేశారు. వ్యవహారం కోర్టు దాకా వెళ్లింది. ప్రతిష్టంభన పేరుతో అసెంబ్లీని రద్దు చేయడం అప్రజాస్వామికమని సుప్రీంకోర్టు తప్పుపట్టింది కానీ అప్పటికే రద్దయిన అసెంబ్లీ పునరుద్ధరించలేదు. ఆరునెలలకే అసెంబ్లీ ఎన్నికలు జరిగి జేడీయూ అధికారంలోకి వచ్చింది. సర్కారియా కమిషన్ సిఫారసుల ప్రకారం గవర్నర్ తొలుత మెజారిటీ సాధించిన పార్టీకి లేదా ప్రీపోల్ సంకీర్ణానికి అవకాశం ఇవ్వాలి. లేదా ఎన్నికల తర్వాత ఏర్పడ్డ సంకీర్ణానికి అవకాశం ఇచ్చి బలపరీక్షకు పురమాయిం చాలి. సర్వసాధారణంగా జరుగుతున్న తంతు ఇదే. ఎన్నికల్లో ఎవరికీ మెజారిటీ రాని సందర్భంలో అత్యధిక స్థానాలు గెలిచిన పార్టీని ప్రభుత్వం ఏర్పాటు కోసం ఆహ్వానించ వచ్చునా లేదా అన్న విషయంలో మాత్రం గవర్నర్లు ఒక్కొక్క సందర్భంలో ఒక్కొక్క విధంగా నిర్ణయాలు తీసుకున్నారు. అలా తీసుకున్న సందర్భం లో విమర్శలు కూడా ఎదుర్కొన్నారు. ఇలా గోవా, కర్నాటక, మహారాష్ట్రల్లో తలబొప్పి కట్టిన సంఘటనలు ఉన్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 164 నిబంధన ప్రకారం ముఖ్యమంత్రిని గవర్నర్ నియమిస్తారు. ముఖ్యమంత్రి సలహాపై ఇతర మంత్రులను నియమిస్తారు. గవర్నర్ అభీష్టం ఉన్నంతకాలం వారు పదవిలో ఉంటారు. ఈ మేరకు గవర్నర్‌లు అంతా ఒకే రీతిన వ్యవహరించారు. కానీ ఎన్నికల్లో హంగ్ ఏర్పడితే ముందుగా ఎవరిని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలన్న విషయంలో ఒక విధానం అంటూ లేకుండా పోయింది. అక్కడే గవర్నర్ల విచక్షణాధికారం చట్టాన్ని అపహాస్యం చేసిన సందర్భాలు చూశాం. రాజకీయ నేతలను గవర్నర్లుగా నియమించడం మొదలయ్యాక విచక్షణాధికారం ఆయా పార్టీల విధానాలకు అనుగుణంగా మారింది. ఇలాంటి దుష్ట సంప్రదాయాలను కాంగ్రెస్ పార్టీ మొదలు పెట్టింది. బిజెపి కొనసాగిస్తోంది. అత్యధిక స్థానాలు గెలుచుకున్న పార్టీని ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలా వద్దా అనే విషయంలో ఒక స్పష్టత ఇస్తే తమిళనాడు వంటి వివాదాలు భవిష్యత్తులో తలెత్తవు. ఆ దిశగా కేంద్రం రాజ్యాంగ సవరణ చేస్తే మరీ మంచిది. డీఎంకే, అన్నాడీఎంకే కూటములు ప్రభుత్వ ఏర్పాటుకు ముందుకు రాని నేపథ్యంలో విజయ్‌కి గవర్నర్ అవకాశం ఇస్తే పెద్దగా అభ్యంతరాలు ఎందుకని చాలామంది ప్రశ్నిస్తున్నారు. కానీ ఇక్కడా గవర్నర్ తన పరిధి మేరకు, రాజ్యాంగ బద్దంగానే మద్దతు లేఖలు కోరారు. అందులో తప్పుకూడా లేదు. తన బలాన్ని నిరూపించుకోవడానికి రెండు వారాల సమయం కావాలని అడగడంతోనే అక్కడ మెలిక ఉంది. అధికారంలోకి వచ్చిన తరవాత ఓ పదిమంది ఎమ్మెల్యేలను కొనడం సులువు. అలాంటి ఉదాహరణలు కోకొల్లలు. కాబట్టి హార్స్ ట్రేడింగ్‌కు అవకాశం లేకుండా, నడుచుకోవాలన్న గవర్నర్ నిర్ణయం సమర్థనీయం. అన్నా డీఎంకే, డీఎంకేల్లో ఒకరు మద్దతిస్తే విజయ్ ముఖ్యమంత్రి కావచ్చు. లేదా డీఎంకే, అన్నా డీఎంకే కూటములు కలిస్తే కాంగ్రెస్, బీజేపీ సహకారం లేకపోయినా ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగే 121 సీట్ల బలం వారికి ఉన్నది. ఈ క్రమంలో గవర్నర్‌ను విమర్శించే వారు చట్టాలను, రాజ్యాంగాన్ని తెలుసుకుంటే మంచిది. మరీ ముఖ్యంగా సినిమా నటులకు ఇది వర్తిస్తుంది.

# ఉత్కంఠకు తెర

మొదటిపేజీ తరువాయి..

ఉదయం 11 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. మే 4న అసెంబ్లీ ఫలితాలు వెలువడిన అనంతరం గవర్నర్‌ను విజయ్ కలవడం ఇది మూడోసారి. విజయ్ రెండు చోట్ల గెలవడంతో టీవీకేకు 107 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం ఉంది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరమైంది. ఐదుగురు ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్ టీవీకేకు మద్దతు ఇవ్వడంతో ఆ బలం 112కు చేరింది. ఈ క్రమంలో ఇద్దరేసి ఎమ్మెల్యేలున్న వీసీకే, సీపీఐ, సీపీఎం సైతం బేషరుతుగా టీవీకేకు మద్దతివ్వాలని నిర్ణయం తీసుకున్నాయి. దీంతో మెజారిటీ అవసరమైన 118 మంది సభ్యుల బలం టీవీకే సంపాదించగలిగింది. దీనికితోడు ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్న ఐయూఎంఎల్ కూడా టీవీకేకు మద్దతు ప్రకటించింది. దీంతో టీవీకేకు మద్దతిస్తున్న ఎమ్మెల్యేల బలం 120కి చేరుకుంది.

తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం ప్రభుత్వం కొలువుదీరడానికి అడుగులు పడుతున్నా.. మిత్రపక్షాల షరతులు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. అటు కాంగ్రెస్, ఇటు వామపక్షాలు వీసీకే తమ మద్దతుకు సంబంధించి కీలక ప్రకటనలు చేశాయి. విజయ్ ప్రభుత్వంలో భాగస్వామ్యంపై వామపక్షాలు తమ వైఖరిని స్పష్టం చేశాయి. టీవీకే ప్రభుత్వానికి తాము కేవలం బయటి నుంచే మద్దతు ఇస్తామని.. కేబినెట్‌లో చేరే ఉద్దేశం లేదని లెఫ్ట్ పార్టీలు ప్రకటించాయి. ప్రస్తుత రాజకీయ అనిశ్చితిని తొలగించి, ఒక సెక్యులర్ ప్రభుత్వం ఏర్పాటు కావాలన్న ఉద్దేశంతోనే విజయ్‌కు మద్దతు ఇస్తున్నట్లు వారు తెలిపారు. ఇక, టీవీకేకు ముందుగానే మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ.. విజయ్‌కు ఒక కీలకమైన షరతు విధించింది. భవిష్యత్తులో టీవీకే ఎట్టి పరిస్థితుల్లోనూ మతతత్వ పార్టీలతో చేతులు కలపకూడదని కాంగ్రెస్ స్పష్టం చేసింది.

ఈ షరతుకు లోబడి ఉంటేనే.. తమ 5 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంటుందని హైకమాండ్ వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వ ఏర్పాటులో అత్యంత కీలకమైన 2 స్థానాలు కలిగిన విదుతలై చిరుతైగల్ కట్చి అధినేత తోల్ తిరుమావళవన్ తనదైన వ్యూహాన్ని తెరపైకి తెచ్చారు. వచ్చే ఉపఎన్నికల్లో తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గాన్ని తమకు కేటాయించాలని ఆయన షరతు పెట్టారు. తిరుమావళవన్ స్వయంగా తిరుచ్చి ఈస్ట్ నుంచి అసెంబ్లీకి పోటీ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ స్థానం ఇస్తేనే టీవీకేకు మద్దతుపై తుది సంతకం చేసే అవకాశం ఉంది. వామపక్షాలు కేబినెట్‌లో చేరకపోవడం వల్ల విజయ్ తన సొంత పార్టీ ఎమ్మెల్యేలకే ఎక్కువ మంత్రి పదవులు ఇచ్చుకునే అవకాశం ఉంటుంది. కానీ, తిరుమావళవన్ కోరుతున్న 'తిరుచ్చి ఈస్ట్' స్థానం విషయంలో విజయ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## కేరళం సిఎం రేసులో కేసీ వేణుగోపాల్

మొదటిపేజీ తరువాయి..

జరుగుతోంది. ఈ రేసులో లోక్‌సభ ఎంపీ కేసీ వేణుగోపాల్ ముందున్నారని తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్‌లు తమ నివేదికను పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు సమర్పించినట్టు పార్టీ వర్గాలు శుక్రవారంనాడు తెలిపాయి. పార్టీకి ఎన్నికైన ఎమ్మెల్యేలు, కూటమి భాగస్వాములు, ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని పార్టీ తుది నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. సీఎం అభ్యర్థుల రేసులో కేసీ వేణుగోపాల్‌తో పాటు గత అసెంబ్లీలో విపక్ష నేత వీడి సతీశన్, వెటన్ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాల పోటీ పడ్డారు. అయితే పార్టీ అధిష్టానానికి అత్యంత విశ్వసనీయుడిగా పేరున్న 63 ఏళ్ల కేసీ వేణుగోపాల్ ముందు వరుసలో ఉన్నట్టు చెబుతున్నారు. ఆయనను తదుపరి సీఎంగా అధిష్టానం ప్రకటిస్తే ఎంపీ స్థానానికి ఆయన రాజీనామా చేయాల్సి ఉంటుంది. కాగా, కాంగ్రెస్ కార్యకర్తలు బహిరంగంగానే వేణుగోపాల్ అభ్యర్థిత్వానికి మద్దతు ప్రకటించారు. యూడీఎఫ్ విజయానికి నిజమైన వ్యూహకర్త ఆయనేనని, ఆయనను నాయకన్, హీరో అని చిత్రీకరిస్తూ పార్టీ కార్యాలయం వెలుపల పోస్టర్లు కూడా వెలిసాయి.



## దేశమంతా కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించుకుంది

మొదటిపేజీ తరువాయి..

ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ దరిద్రాన్ని నెత్తిపై రుద్దుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థులు ఆగమవుతున్నారని అన్నారు. రెండున్నరేళ్లలో నోటిఫికేషన్లు లేవని తెలిపారు. మేమేం తప్పు చేశామని అరెస్టు చేస్తారని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్‌కు కంటిలో నలుసులా తయారయ్యామని అరెస్టు చేస్తారా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలేవి? రైతు డిక్లరేషన్ సంగతి ఏమైందని నిలదీశారు. బీఆర్ఎస్ ఆందోళనతో కాంగ్రెస్ ఆగమైతుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం బావుసింగ్ భూక్య తండాలో శుక్రవారం జరిగిన జగదాంబ మాత సేవాలాల్




మహరాజ్ విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గతంలో మాదిరిగా వీర్నపల్లిలో కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేస్తామని కేటీఆర్ తెలిపారు. మన ప్రభుత్వం లేకున్నా గ్రామాలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మనకు మళ్లీ మంచిరోజులు తిరిగి వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది.. రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్‌ది దండుపాళ్యం ముఠా అని విమర్శించారు. మేడారం అభివృద్ధి పనుల్లో వాటాల కోసం మంత్రులు కొట్లాడుకున్నారని గుర్తుచేశారు. ఏ ఊరికి వెళ్లినా మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఒక్క ఓటు తప్పునకు ఐదేళ్ల శిక్ష తప్పదని.. ఓపిక పట్టాలని సూచించారు. ఇవాళ ఏవారం.. రేపు ఏవారం తప్ప బీజేపీ వాళ్లకు ఏమీ తెలియదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. బండి సంజయ్ కాదు.. తొండి సంజయ్ అని విమర్శించారు. బండి సంజయ్ ఎక్కడైనా ఒక బడి, ఒక గుడి కట్టించారా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో యాదాద్రిని అద్భుతంగా నిర్మించామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో భూముల విలువ పడిపోయిందని అన్నారు.

## తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి

మొదటిపేజీ తరువాయి..

బహుశా అగ్నిమిత్ర పాల్‌కు కేటాయించే అవకాశం ఉంది. ప్రాంతీయ సమీకరణలు దృష్టిలో పెట్టుకుని ఉత్తర బెంగాల్, గిరిజన ప్రాంతాలకు కేబినెట్‌లో పెద్దపీట వేయనున్నారని సమాచారం.తమిళనాడులో విజయ్ లాగే సువేందు అధికారి కూడా ఈ ఎన్నికల్లో రెండు చోట్ల భవానీపూర్, నందిగ్రామ్ పోటీ చేసి రెండింటిలోనూ ఘనవిజయం సాధించారు. ముఖ్యంగా భవానీపూర్‌లో మమతా బెనర్జీపై 15,000 పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచి 'జెయింట్ కిల్లర్'గా నిలిచారు. 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీని సాధించింది. టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. ఉదయం జరగనున్న ఈ కార్యక్రమం ద్వారా బెంగాల్ గడ్డపై కమల దళం అధికారికంగా పాలనను ప్రారంభించనుంది. సువేందు 1970 డిసెంబరు 15న తూర్పు మేదినీపూర్‌లోని కర్కులీలో జన్మించారు. ఎంఏ చదివారు. ఆయనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం. తండ్రి సిసిర్ అధికారి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారు. యూపీఏ హయాంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రిగానూ ఉన్నారు. సువేందు 1995లో తొలిసారి కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. 1998లో తండ్రితో కలిసి టీఎంసీలో చేరారు. సువేందు 2006-09 మధ్య రాజకీయాల్లో బాగా ఎదిగారు. 2006లో తొలిసారి కొంటాయి (దక్షిణ) నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచారు. అదే ఏడాది కొంటాయి మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్‌గానూ బాధ్యతలు చేపట్టి.. మూడేళ్లు ఆ పదవిలో కొనసాగారు. సువేందు రాజకీయ జీవితంలో 2007 నాటి నందిగ్రామ్ ఉద్యమానిది ప్రత్యేక పాత్ర. నందిగ్రామ్‌లో 10 వేల ఎకరాలు సమీకరించి సెజ్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని అప్పటి వామపక్ష ప్రభుత్వం భావించింది. దానికి వ్యతిరేకంగా తృణమూల్ పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టింది. వాటిని సువేందు ముందుండి నడిపించారు. నందిగ్రామ్ ఉద్యమం విజయవంతం కావడంతో.. జంగల్ మహల్ (పశ్చిమ మేదినీపూర్, పురూలియా, బాంకురా జిల్లాలు) ప్రాంతానికి తృణమూల్ ఇంఛార్జిగా సువేందును మమత నియమించారు. మమతకు అత్యంత సన్నిహిత నేతల్లో ఒకరిగా ఎదిగారు. సువేందు 2009లో తమ్లుక్ స్థానం లోక్‌సభ ఎంపీగా గెలిచి జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2016లో నందిగ్రామ్ ఎమ్మెల్యేగా విజయం సాధించి.. మమత సర్కారులో మంత్రి పదవి చేపట్టారు. తృణమూల్ వ్యవస్థాపక సభ్యుడైన ముకుల్ రాయ్ 2017లో పార్టీని వీడారు. అప్పటి నుంచి తృణమూల్‌లో సువేందు ప్రభావం మరింత పెరిగింది. పార్టీలో మమత తర్వాత నంబర్-2 ఈయనేనని అంతా అనుకున్నారు. అయితే క్రమంగా పరిస్థితులు మారిపోయాయి. మమత తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి పార్టీలో అధిక ప్రాధాన్యమివ్వడం, ఆయనకే పార్టీ పగ్గాలు అప్పగించేలా కనిపించడం సువేందుకు రుచించలేదు. అప్పటికే శారదా కుంభకోణంలో ఆరోపణలు రావడంతో కొంత ఉక్కిరిబిక్కిరయ్యారు. దీంతో 2020 చివర్లో అనూహ్యంగా తృణమూల్‌ను వీడి భాజపాలో చేరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తరఫున నందిగ్రామ్ నుంచి బరిలోకి దిగిన సువేందు.. మమతను ఓడించారు. అనంతరం రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతను మరోసారి ఓడించి, ఇప్పుడు ఏకంగా బెంగాల్ సీఎంగా బాధ్యతలు చేపట్టడానికి సిద్ధమయ్యారు.



## 13న పుదుచ్చేరి సీఎంగా రంగస్వామి ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

సాధించింది. ప్రభుత్వ ఏర్పాటుకు కేంద్రమంత్రి మాండవీయ, రంగసామి నేతృత్వంలో మిత్ర పక్ష నాయకులు, ఎమ్మెల్యేలు శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పుదుచ్చేరి ఎన్డీయే కూటమి అధ్యక్షుడిగా ఎన్.రంగసామిని ఎన్నుకుని, తమ పార్టీల తరఫున ఆయనకు మద్దతు లేఖ అందజేశారు. అనంతరం లెఫ్టినెంట్ గవర్నర్ కైలాశ్‌నాథన్‌ను లోక్‌నివాస్‌లో కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కూటమి నేతలు కోరారు. దీంతో ఈనెల 13న సీఎం రంగసామి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఏర్పాట్లు మొదలయ్యాయి. మంత్రివర్గ సభ్యులు, ఇతర పదవులపై ఇంకా చర్చలు పూర్తికాలేదు. మంత్రుల ప్రమాణస్వీకారం మరో తేదీన జరపాలని నిర్ణయించారు.

**MANAPPURAM HOME FINANCE LTD.**
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
రిజిస్టర్డ్ ఆఫీసు: 8/596 ఎ, ప్రద్యుమ్నప్రభ బిల్డింగ్, శ్రీరామ స్వామి దేవాలం దగ్గర, చేర్పు-త్రిప్రాయర్ రోడ్డు, త్రిప్రాయర్, త్రిస్సూర్, కేరళ 680567, ఫోన్ నెం. 0487-3520504, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (2002 యొక్క 54) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("ఎంఎహెచ్ఓఎఫ్ఐఎన్")** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు జారీ **చేసిన డిమాండ్ నోటీసు** ప్రకారము రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరియున్నారు. సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు *(యాక్ట్)లోని రూల్ 9తో చదవబడు సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని **లాంఛనముగా** స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరపరాదనియు ఒక వేళ జరిపినట్లయితే వాటి సంబంధిత ఆస్తుల కొరకు దిగువ తెలిపిన విధంగా **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జ్‌కి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | ఆసక్తి వ్యక్తీకరించిన తనఖాపెట్టబడిన స్థిరాస్తి వివరణ | డిమాండ్ పంపిన నోటీసు తేది & రావలసిన బకాయి మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | బొగ్గుల శ్రీదేవి<br>బొగ్గుల సురేష్ | | | 07-05-2026 |

తేది: 9 మే, 2026, ప్రదేశం: తెలంగాణ, సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

Development Commissioner for Handlooms Govt. of India, New Delhi
SILK MARK
**రాష్ట్ర స్థాయి చేనేత ప్రదర్శన-2026**
**చేనేత వస్త్ర ప్రదర్శన మరియు అమ్మకం**
**తేది 08-05-2026 నుండి 17-05-2026 వరకు**
ఉ॥ 10 గంటల నుండి రా॥ 10 గంటల వరకు
వేదిక : సత్యసాయి నిగమాగమం, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్
రండి... చేనేతల అద్భుతాలతో అనుభూతి చెందండి
చేనేతను ధరించండి మరియు ప్రోత్సహించండి
ప్రవేశం ఉచితం | అందరూ ఆహ్వానితులే
చేనేతకు ప్రోత్సాహం - నేతన్నల్లో ఉత్సాహం
సౌజన్యం:
అదనపు కమీషనర్, చేనేత అభివృద్ధి
జౌళి మంత్రిత్వశాఖ,
భారత ప్రభుత్వము, న్యూఢిల్లీ.

**Bandhan Bank** | రీజినల్ ఆఫీస్: నేతాజీ మార్గ్, మీఠాఖాళీ సిక్స్ రోడ్స్ దగ్గర, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్-6. ఫోన్: +91-26421671-75

**రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు**

కింద పేర్కొన్న ఖాతా నిరర్థక ఆస్తి (NPA)గా మారినందున, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (ది యాక్ట్), 2002లోని సెక్షన్ 13(2) కింద బంధన్ బ్యాంక్ లిమిటెడ్ కింది రుణగ్రహీతలకు జారీ చేసిన డిమాండ్ నోటీసు అందకుండా తిరిగి వచ్చింది. అందువల్ల, ఈ నోటీసు మీ అందరికీ మరియు విస్తృత ప్రజానీకానికి ప్రచురణ ద్వారా జారీ చేయబడుతోంది.

| రుణగ్రహీత(లు), గ్యారంటర్(లు) పేరు & లోన్ అకౌంట్ నం.లు | తనఖా పెట్టబడిన ఆస్తి (సెక్యూర్డ్ అసెట్) వివరాలు | డిమాండ్ నోటీసు తేదీ/ ఎన్‌పిఏ తేదీ | డిమాండ్ నోటీసు తేదీ నాటికి బకాయి ఉన్న అమౌంట్ | నోటీసు అంటించిన తేదీ |
|---|---|---|---|---|
| 1. జాన్ కాంత్ మల్లారప్ రుణగ్రహీత & తనఖాదారు<br>2. జ్యోతి జాన్ మల్లారప్ సహ-రుణగ్రహీత<br>20003540000040,<br>20003540000048 | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కాప్రా సర్కిల్, GHMC పరిధిలోని ఉప్పల్ మండలం, మీర్‌పేట గ్రామం, తిరుమల నగర్, వార్డు నెం. 5, బ్లాక్ నెం. 2, ప్లాట్ నెం. 104లో భాగంగా, ప్రాంగణ నెం. 5-2-46/1తో, "పి.ఎస్. క్లాసిక్" భవనం యొక్క మొదటి అంతస్తులో ఉన్న, ఫ్లాట్ నెం. 102, ఇంటి నెం. 5-2-46/1/102, PTIN నెం. 1010501009 గల ఆస్తి 1002 చదరపు అడుగుల ప్లింత్ విస్తీర్ణం (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్ ప్రాంతంతో కలిపి) కలిగిన ఈ ఫ్లాట్‌తో పాటు, మొత్తం 576 చదరపు గజాలు లేదా 481.53 చదరపు మీటర్లు గల స్థలంలో, 45 చదరపు గజాలు లేదా 37.62 చదరపు మీటర్లు గల అవిభక్త స్థల వాటా ఆస్తి యొక్క యావత్తు. మొత్తం కాంప్లెక్స్ సరిహద్దులు: ఉత్తరం - ఇంటి నెం. 5-2-103; దక్షిణం - 30 అడుగుల వైడ్ రోడ్డు; తూర్పు - 20 అడుగుల వైడ్ రోడ్డు; పడమర - (అంటే) కాంపౌండ్ గోడ 500017. ఈ ఆస్తి శ్రీమతి జ్యోతి జాన్ మల్లారప్ గారి యాజమాన్యంలో ఉంది మరియు సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఉత్తరం వైపు - ఓపెన్ టు స్కై; తూర్పు వైపు - కారిడార్ మరియు లిఫ్ట్; పడమర వైపు - ఓపెన్ టు స్కై; దక్షిణం వైపు - ఫ్లాట్ నెం. 101. | 13 ఫిబ్రవరి 2026<br>03 అక్టోబర్ 2025 | రూ. 43,45,525.52 | 06 మార్చి 2026 |

ఈ నోటీసు ద్వారా, మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయిలను, వాటిపై అదనపు వడ్డీ, ఖర్చులు మరియు ఇతర రుసుములతో సహా, ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించాలని మీకు డిమాండ్ చేయబడుతోంది; ఒకవేళ మీరు అలా చేయని పక్షంలో, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) కింద తదుపరి చర్యలు తీసుకోవడానికి బ్యాంకు ముందుకు సాగుతుంది. తాకట్టు పెట్టిన ఆస్తులను విడిపించుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, ఈ చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) లోని నిబంధనల వైపు రుణగ్రహీతల/తాకట్టుదారుల దృష్టి సారించాల్సిందిగా కోరడమైనది.

ప్రదేశం: హైదరాబాద్, తేది:9 మే 2026 అధీకృత అధికారి, బంధన్ బ్యాంక్ లిమిటెడ్

## ఉన్నత విద్యకు వెళ్లే వారికి అండ

**పావలా వడ్డీకే రుణాలు అందించేలా చర్యలు**

**కెలక్టర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు ఆదేశాలు**

అమరావతి,మే8: దేశ విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్లే విద్యార్థులకు పావలా వడ్డీకే విద్య రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్లను సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. విద్యార్థుల ఉన్నత విద్యను ప్రోత్సహించడమే లక్ష్యమని అన్నారు. చాలామంది రుణాలు అందక చదువుకలేక పోతున్నారని, అలాంటి వారికి అండగా నిలవాల్సి ఉందన్నారు. శుక్రవారం రాజధాని అమరావతిలో జిల్లా కలెక్టర్ల సమావేశంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష నిర్వహించారు. ఈ




సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలతోపాటు తల్లికి వందనం, సంక్షేమంపై అధికారులకు సీఎం చంద్రబాబు సూచనలు చేశారు. అలాగే పథకాల అమలు, లబ్ధిదారుల ఇంటిగ్రేషన్‌పై వారికి సీఎం దిశానిర్దేశర చేశారు. అన్నదాత సుఖీభవ, దీపం 2.0, స్త్రీ శక్తి, దివ్యాంగశక్తి పథకాలపై చర్చించారు. దీపం-2.0 పథకం కింద 1.08 కోట్ల మంది లబ్దిదారులు ఉన్నారని తెలిపారు. దీపం-2.0 పథకానికి ఇప్పటి వరకు రూ.3,504 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. స్త్రీ శక్తి కోసం ఏడాదికి రూ.1,940 కోట్ల ఖర్చు అవుతుందని చెప్పారు. తల్లికి వందనం కింద 67 లక్షల మందికి రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. ఏజెన్సీల్లో కాఫీ, పసుపు, కుంకుమపువ్వు సాగుకు ప్రోత్సాహం ఇస్తున్నట్లు ప్రకటించారు. అరకు కాఫీకి గ్లోబల్ బ్రాండ్ తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. జిల్లా కలెక్టర్ల సమావేశం గురువారం రాజధాని అమరావతిలో ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశం సాయంత్రం ముగిసింది.

## రాయలసీమ కాదు.. రాయల్ సీమ

రాయల్ ఎన్‌ఫీల్డ్ రాకపై ఎక్స్‌లో బాబు పోస్ట్

అమరావతి,మే8: ఏపీకి ప్రపంచ ప్రఖ్యాత ఐకానిక్ మోటార్ సైకిల్ బ్రాండ్ 'రాయల్ ఎన్‌ఫీల్డ్' రాబోతోంది. తిరుపతిలో రూ.2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఏపీకి రాయల్ ఎన్‌ఫీల్డ్ రాకపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'రాయలసీమ ఇప్పుడు రాయల్‌సీమ' అనే టైటిల్‌తో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ ఉన్న ఫొటోను సీఎం చంద్రబాబు షేర్ చేశారు. ఈ ఫొటోకి 'రాయలసీమకు దూసుకువస్తున్న రాయల్ ఎన్‌ఫీల్డ్' అంటూ క్యాప్షన్ పెట్టారు. రెండు రోజుల క్రితం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎస్ఐపీబీ).. రాయల్ ఎన్‌ఫీల్డ్ తయారీ పరిశ్రమకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్ట్ కోసం సత్యవేడు పరిధిలోని వన్నెలూరు, రాళ్లకుప్పం గ్రామాల్లో సుమారు 267 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఈ పరిశ్రమ ద్వారా సుమారు 5,000 మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. గురువారం జరిగిన కలెక్టర్ల సమావేశంలోనూ ఏపీకి రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రావడంపై సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. కాలేజీ రోజుల్లో బు÷-లలెట్ బండి నడిపిన సంగతులను సీఎం గుర్తుచేసుకున్నారు. 'కాలేజీ రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ డ్రైవ్ చేశా.. ఇప్పుడు ఆ సంస్థను ఏపీకి తెచ్చాం' అంటూ ఆనాటి జ్ఞాపకాలను చంద్రబాబు పంచుకున్నారు.

## ఎపి ఈసెట్ ఫలితాలు విడుదల

విజయవాడ,మే8: పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తయిన విద్యార్థులు బీటెక్ ద్వితీయ సంవత్సర ప్రవేశాల కోసం నిర్వహించిన ఏపీ ఈసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 23న ఈసెట్ జరగ్గా.. 32,434 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 29,750 మంది(91.27 శాతం అర్హత సాధించారు.

## సచివాలయంపై డ్రోన్ కలకలం

సోషల్ మీడియా ప్రచారంపై సర్కార్ సీరియస్

అమరావతి,మే8: రాజధాని అమరావతిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా కలెక్టర్ల సదస్సు జరుగుతున్న సమయంలో.. సచివాలయంపై డ్రోన్ కలకలం అంటూ కొందరు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేశారు. ఈ అంశాన్ని ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా తీసుకుంది. శాంతిభద్రతల దృష్ట్యా కీలకమైన సమయంలో ఇలాంటి పుకార్లు పుట్టించడం వెనుక కుట్ర కోణం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. విజయవాడలోని సచివాలయంలో కలెక్టర్ల సదస్సు జరుగుతోంది. ఈ క్రమంలోనే ఆకాశంలో కనిపించిన ఓ విమానాన్ని.. డ్రోన్‌గా చిత్రీకరిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు కలకలం రేపాయి. కలెక్టర్ల సదస్సు జరుగుతున్న వేళ భద్రతా వైఫల్యం జరిగిందంటూ విమర్శలు చేసే ప్రయత్నం చేశారు. అయితే, పోలీసుల విచారణలో అసలు నిజం బయటపడింది. ఢిల్లీ నుంచి విజయవాడ వస్తున్న ం౨2903 విమానాన్ని చూపించి.. అది డ్రోన్ అంటూ తప్పుడు ప్రచారం చేశారని పోలీసులు నిర్ధారించారు. సదరు విమానం నిర్ణీత షెడ్యూల్ ప్రకారమే ల్యాండింగ్ కోసం ఆ మార్గంలో ప్రయాణించిందని అధికారులు స్పష్టం చేశారు.

## 12న ఇంద్రీకీలాద్రిపై హనుమత్ జయంతి

విజయవాడ,మే8: ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిపై మే 12న హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకల కోసం దుర్గగుడి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. మే 12న ఉదయం 6 గంటల నుంచి ప్రత్యేక పూజలు ప్రారంభంకానున్నాయి. ఆలయ ప్రాంగణంలో ఉన్న మూడు ఆంజనేయస్వామి ఆలయాల్లో విశేష పూజలు జరుగనున్నాయి. అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు. క్షేత్ర పాలక ఆంజనేయస్వామికి ఆకుపూజ కార్యక్రమం చేయనున్నారు. మెట్ల మార్గంలోని ఆంజనేయస్వామి ఆలయంలో అర్చకులు పూజలు నిర్వహించనున్నారు. నాగవల్లీ దళార్చన శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని పుష్పాలు, ప్రత్యేక దండలతో ఆలయాలను సర్వాంగ సుందరంగా అలంకరించనున్నారు. ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని దేవస్థానం పిలుపునిచ్చింది.



# గవర్నెన్స్‌లో స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ ముఖ్యం

**ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకోవడం సరికాదు**

**సిఎస్ నుంచి మండలస్థాయి వరకు ఫైళ్ల క్లియరెన్స్ కావాలి**

**ఆన్‌లైన్ ఫైలింగ్ అన్నది పూర్తిగా అందుబాటులోకి రావాలి**

**మాన్యువల్ ఫైలింగ్ విధానం తుడిచిపెట్టుకు పోవాలి**

**టెక్నాలజీతో పోటీపడి ముందుకు సాగాలి**

**ఎస్సీలతో పాటు బుడగజంగాలకు సంక్షేమ పథకాలు**

**వారందరికి గృహ వసతి కల్పించాల్సిందే**

**ఆగస్టు 15లోగా సామూహిక గృహ ప్రవేశాలు**

**2027 నాటికి మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణం**

**కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు దిశానిర్దేశం**

అమరావతి,మే8: స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌లో ఫైళ్ల క్లియరెన్స్ అనేది అతి ముఖ్యమైన అంశమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎస్, సెక్రటరీలు, హెచ్‌వోడీలు మొదలుకొని.. మండల స్థాయి వరకు ఫైళ్ల క్లియరెన్సులో వేగం పెంచాలని ఆదేశించారు. రు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందిస్తూ.. ఆన్‌లైన్ సేవలను పూర్తిగా అందుబాటులోకి తెస్తే ప్రజల సమయం వృధా కాదని తెలిపారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ జరిగితే పాలన సులభతరం అవుతుందని సూచించారు. వాట్సాప్ గవర్నెన్సు మనమిత్ర ద్వారా పౌరసేవలపై ప్రజలకు శిక్షణ ఇస్తున్నామని సీఎం తెలిపారు. మాన్యువల్ ఫైళ్లనేవి దాదాపు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రెండో రోజు కలెక్టర్ల సదస్సులో ఫైళ్లక్లియరెన్స్, అవేర్, డేటా లేక్ అంశాలపై సీఎం సమీక్షించారు. ఫైళ్లను త్వరగా క్లియర్ చేస్తే ప్రభుత్వ సేవలు మరింత త్వరగా అందుతాయని సీఎం అన్నారు. పాలనకు టెక్నాలజీ అనుసంధానించడంతో పాటు... హ్యూమన్ టచ్ కూడా ముఖ్యమని వ్యాఖ్యానించారు. 24 గంటల్లోపు ఈ-ఫైల్స్ డిస్పోజ్ చేసేలా మంత్రులు, అధికారులు శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో అందరి పనితీరును ఎప్పటికప్పుడు నమోదు చేస్తూనే ఉన్నామని వెల్లడించారు. జిల్లాల్లో ఇ-ఆఫీస్ ద్వారా లేని ఫైల్స్ ఎన్ని ఉన్నాయో గుర్తించాలని సూచించారు. జిల్లా




స్థాయిలో హెచ్ఓడీలు తప్పనిసరిగా ఈ-ఫైల్స్ మాత్రమే జనరేట్ చేయాలని ఆదేశించారు. ప్రజలకు సేవలందించే విషయంలో, మరింత మెరుగైన పాలనకు కలెక్టర్లు వినూత్నంగా ఆలోచించాలన్నారు. క్లియరెన్స్ రోజుల వ్యవధి నుంచి గంటల వ్యవధిలోకి రావడంపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. క్లియరెన్స్‌లో వేగంగా ఉన్న మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలు, సెక్రటరీలను సీఎం అభినందించారు. పెద్దమొత్తంలో ఫైళ్ల వచ్చినా సరాసరి 10 గంటల వ్యవధిలో డిస్పోజ్ చేసిన సీఎస్ సాయి ప్రసాద్‌కు సీఎం అభినందనలు తెలిపారు. అవేర్ సహా వాట్సాప్ గవర్నెన్సు వినియోగంపై కలెక్టర్లకు సీఎం సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రొసీజర్స్ సులభతరం కావాలన్నారు. కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉంటే ఎంత టైమ్ వృధా అవుతుందో ఆలోచించాలని అన్నారు. ఇప్పటికే 29 లక్షల మందికి ట్రైనింగ్ ఇచ్చామని.. 90 శాతం ప్రభుత్వ సేవలు వాట్సాప్‌లో అందుబాటులో ఉన్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. డిసెంబర్ నాటికి అన్ని సేవలను వాట్సాప్‌లో అందించేలా చూడాలని ఆదేశించారు. మాన్యువల్ టచ్ పాయింట్ల వద్దకు వచ్చే ప్రజలకు వాట్సాప్ వినియోగాన్ని వివరించాలన్నారు. స్మార్ట్ ఫోన్లు లేని కుటుంబాలు 34 శాతంగా ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ సేవల ద్వారా అవినీతితో పాటు దుర్వినియోగం కూడా తగ్గుతుందని చెప్పుకొచ్చారు. అవేర్ 2.0 నుంచి వచ్చే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. పిడుగుల హెచ్చరికలను జారీ చేయటంలో ఇంకా పర్ఫెక్షన్ రావాలన్నారు. తుఫాన్ల హెచ్చరికల సమయంలో నేరుగా మొబైళ్లకే మెసేజ్‌లు పంపించాలని తెలిపారు. తుఫాన్ల హెచ్చరికలను స్వర్ణ గ్రామ, వార్డుల ద్వారా కూడా పంపించాలని అన్నారు. సీవీడ్ సాగుపై తీరప్రాంత జిల్లాల కలెక్టర్లు దృష్టి సారించాలని సూచించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అక్రమ కట్టడాలపై దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీలు, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు చేశారు. అవేర్ సహా వాట్సాప్ గవర్నెన్సు వినియోగంపై కలెక్టర్లకు సీఎం సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రొసీజర్స్ సులభతరం కావాలన్నారు. ఆన్‌లైన్ సేవలను పూర్తిగా అందుబాటులోకి తెస్తే ప్రజల సమయం వృధా కాదని తెలిపారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ జరిగితే పాలన సులభతరం అవుతుందని సూచించారు. మాన్యువల్ టచ్ పాయింట్ల వద్దకు వచ్చే ప్రజలకు వాట్సాప్ వినియోగాన్ని వివరించాలన్నారు. స్మార్ట్ ఫోన్లు లేని కుటుంబాలు 34 శాతంగా ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ సేవల ద్వారా అవినీతితో పాటు దుర్వినియోగం కూడా తగ్గుతుందని చెప్పుకొచ్చారు. అవేర్ 2.0 నుంచి వచ్చే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అక్రమ కట్టడాలపై దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీలు, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు చేశారు.

ఎస్సీలకు కలిగే ప్రతి లబ్దిని బుడగ జంగాలకు వర్తింప చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఆగస్టు 15లోగా 2.50 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు జరగాలని సీఎం ఆదేశించారు. డిసెంబర్ నాటికల్లా మరో 2.38 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు జరగాలన్నారు. 2027 డిసెంబర్ నాటికి మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సమావేశంలో వివిధ సంక్షేమ శాఖలు, సమ్మర్ యాక్షన్ ప్లాన్, హౌసింగ్ వంటి అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాలు, ఇళ్ల పట్టాల పంపిణీ, క్రమబద్ధీకరణ వంటి అంశాలపై కలెక్టర్ల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2 లక్షల మందికి ఇంటి జాగాలు అవసరం అవుతాయని అంచనా వేసినట్లు సీఎం తెలిపారు. 3 సెంట్లు గ్రామాలు, 2 సెంట్లు అర్బన్ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉందన్నారు. లబ్దిదారులు అంగీకరిస్తే.. ప్రస్తుతం ఉన్న వారికి అదే లే అవుట్లల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సూచించారు. ఇబ్బందులు లేని చోట భూసేకరణ, సమీకరణతో ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భూములు, కొండ ప్రాంతాల్లో నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. ఇళ్ల క్రమబద్ధీకరణలో ఏమైనా ఇబ్బందులు వస్తే కేబినెట్‌కు పంపాలని... ఆమోదిస్తామన్నారు. ఇళ్ల క్రమబద్ధీకరణ పూర్తి చేయగలిగితే.. విజయవాడలో 60 వేల మందికి, విశాఖలో 30 వేల మందికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. గుంటూరులో 22ఏ భూముల సమస్యలను పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చాలనే డిమాండ్ ఉందని.. దీనిపై కేంద్రంతో మాట్లాడతామన్నారు. కేంద్రం నుంచి అనుమతులు వచ్చేలోపు ఉద్యోగాలు మినహా ఎస్సీలకు వర్తింప చేసే ప్రతి ప్రయోజనాన్ని బుడ గజంగాలకు వర్తించేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో బీసీ కులాల వెనుకబాటుతనం అధ్యయనం చేయడానికి ఓ ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల్లో తగిన రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. బీసీ హాస్టళ్లల్లో ఆర్వో యూనిట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని.. హాస్టళ్లకు మరమ్మతులు చేపట్టామని తెలిపారు. ముస్లిం జనాభా ఉన్న చోట 175 నియోజకవర్గాల్లోనూ రూరల్ ఆటోనగర్‌లు ఏర్పాటు చేస్తే ఓ పారిశ్రామికవాడ సిద్ధం అవుతుందని అన్నారు. వక్ఫ్ బోర్డు స్థలాల్లో ఈ పారిశ్రామికవాడలను మైనారిటీల కోసమే ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. లైవ్ లీ హుడ్ హబ్‌లుగా వీటిని అభివృద్ధి చేయాలని సూచించారు. జలధార, పశుగ్రాసం సహా వివిధ కార్యక్రమాలను కేంద్ర పథకాలతో ఇంటిగ్రేట్ చేసి అమలు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## ఆపదలో అండగా... సేవల్లో మిన్నగా రెడ్‌క్రాస్

అవసరంలో ఆదుకునే చేయి... రెడ్‌క్రాస్ సేవా స్ఫూర్తి

ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,మే8: సమాజంలో ఆపద సమయంలో ముందుండి సేవలు అందిస్తూ మానవత్వానికి ప్రతీకగా నిలుస్తున్న సంస్థ రెడ్‌క్రాస్ అని, అవసరంలో ఉన్నవారికి అండగా నిలబడటం, విపత్తుల సమయంలో సాయం అందించడం, రక్తదానం వంటి కార్యక్రమాల ద్వారా రెడ్‌క్రాస్ విశిష్ట సేవలు అందిస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా మానవతా సేవలకు ప్రతీకగా నిలిచిన రెడ్‌క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనాంట్ జయంతి సందర్భంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకలు విజయవాడలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు, రోడ్డు ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. సమాజంలో మానవత్వాన్ని నిలబెట్టే సంస్థగా రెడ్ క్రాస్ విశేష పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా రక్తదాన శిబిరాలు, వైద్య సేవలు, పేదలకు సహాయం వంటి కార్యక్రమాల ద్వారా ఎంతో మందికి అండగా నిలుస్తోందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ డా. జి.సమరం మాట్లాడుతూ యువతలో రక్తదానంపై అవగాహన పెంచుతున్నట్లు తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని ఆరోగ్య శిబిరాలు, ప్రాథమిక చికిత్సకు సంబంధించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ల్గ÷స్ ఛైర్మన్ డా. వెలగా జోషి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలు



కేవలం వైద్యరంగానికే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను పెంపొందించే దిశగా కొనసాగుతున్నాయని అన్నారు. కార్యదర్శి చిట్టిబాబు సంస్థ చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ కనకారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, రెడ్ క్రాస్ వాలంటీర్లు, వైద్య సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు. రక్తదానం, మానవతా సేవల ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

## కిడ్నీ రోగులకు అండగా ప్రభుత్వం

రాష్ట్రంలో కొత్తగా 12 దయాలసిస్ కేంద్రాలు

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి,మే8: రాష్ట్రంలో కిడ్నీ సమస్యలతో ఇబ్బంది పడుతున్న రోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. శుక్రవారం రాజధాని అమరావతిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ..



రాష్ట్రంలో కొత్తగా 12 దయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రైవేట్ ఏజెన్సీకి టెండర్ ద్వారా వీటి నిర్వహణ చేపడతాయని తెలిపారు. ఇప్పటికే కూటమి పాలనలో 12 దయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. అదనపు దయాలసిస్ కేంద్రాలతో కలిపి మొత్తం 73 కిడ్నీ సమస్యతో ఇబ్బంది పడుతున్నవారికి అందుబాటులోకి వచ్చాయని మంత్రి సత్యకుమార్ వివరించారు. 'ప్రైమ్ మినిస్టర్ నేషనల్ దయాలసిస్ ప్రోగ్రాం' కింద రాష్ట్రంలోని సెకండరీ ఆసుపత్రుల్లో 61 కేంద్రాలు నడుస్తున్నాయని వివరించారు. వీటికి అదనంగా ఈ 12 కేంద్రాలు వస్తున్నాయని తెలిపారు. కొత్త కేంద్రాల రాకతో దూర ప్రాంతాలకు వెళ్లి రక్త శుద్ధి చేయించుకునే రోగులకు అవస్థలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సేవలు పూర్తిగా ఉచితమని తెలిపారు. ఈ కేంద్రాల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం ఐదేళ్లకు కలిపి సుమారు రూ.30 కోట్ల వరకు ఖర్చు చేస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ వివరించారు. ఇక ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 2,721పైగా దయాలసిస్ మిషన్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 985 మిషన్లు, నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో 1,736 దయాలసిస్ మిషన్లు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 21,504 మంది కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు ఉన్నారు.

## తెలంగాణలో వైభవంగా రైతు వారోత్సవాలు

మొదటిపేజీ తరువాయి..

విత్తన మరియు సేంద్రీయ ధ్రువీకరణ అథారిటీ డెవలప్ చేసిన టీజీ ఆర్గానిక్స్ మొబైల్ యాప్ గౌరవ మంత్రివర్యుల చేతుల మీదుగా ప్రారంభించబడింది. రాష్ట్రవ్యాప్తంగా 14,565 మట్టి నమూనాలను సేకరించి, 20,734 మట్టి విశ్లేషణ పత్రాలను రైతులకు అందజేశారు. నానో ఎరువుల వినియోగం, ప్రకృతి వ్యవసాయం, సన్న వరి సాగు వంటి అంశాలపై రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో 1,32,423 మంది రైతులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. మే 5న హనుమకొండలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , కొండ సురేఖఆధ్వర్యంలో మెగా రైతు మేళా నిర్వహించారు. ప్రత్యామ్నాయ పంటల సాగు, ముఖ్యంగా ఆయిల్ పామ్, నూనె గింజలు, పప్పు ధాన్యాల సాగుపై రైతులకు శిక్షణ ఇచ్చారు. బిందు సేద్యం, నీటి పొదుపు సాంకేతికతల వినియోగంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. మే 6న రైతులకు పంట రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డులు, సహకార సంఘాల సేవలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 12,779 మంది రైతులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గోదాముల నిల్వ సదుపాయాలు, కనీస మద్దతు ధర, మార్కెటింగ్ అవకాశాలపై మార్కెటింగ్ శాఖ అధికారులు రైతులకు వివరించారు. మే 7న ఆధునిక వ్యవసాయ యంత్రాలు, డ్రోన్ సాంకేతికత ప్రదర్శనలు నిర్వహించారు. 45,901 మంది రైతులు పాల్గొన్న ఈ కార్యక్రమాల్లో 1,344 వ్యవసాయ యంత్రాలను ప్రదర్శించారు. 370 మంది రైతుల నుండి యంత్రాల కోసం దరఖాస్తులు స్వీకరించారు. అలాగే పీఎం కుసుమ్ పథకం కింద సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, సబ్సిడీలపై అవగాహన కల్పించారు. మే 8న నిర్వహించిన మండల స్థాయి సమావేశాల్లో పశుసంవర్ధక, మత్స్య మరియు నీటిపారుదల శాఖల అధికారులు రైతులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వేసవిలో పశువుల సంరక్షణ, పచ్చిగడ్డి సాగు, చెరువుల నిర్వహణ, చేపల ఉత్పత్తి పెంపు, కాలువల మరమ్మతులు, గేట్ల నిర్వహణ వంటి అంశాలపై కార్యాచరణ వివరించారు. రైతు వారం కార్యక్రమాల ద్వారా రైతుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించి, వ్యవసాయ ఖర్చులు తగ్గించి, దిగుబడులు మరియు ఆదాయాలు పెంచడం ద్వారా తెలంగాణ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మెగా రైతు మేళలో పాల్గొన్న వ్యవసాయ శాఖమాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు పండించిన వరి మొక్కజొన్న జొన్న పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటుం దని రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుతూ అధిక ఆదాయం ఇచ్చే ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలని దీనికి ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందని ప్రభుత్వం నిర్ణయించిన ధరకే కొనుగోలు చేస్తుందని రైతులు ఈ పంట పండించడం ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని వారికి బదులుగా పప్పు దినుసులు కూరగాయ పంటలను పూల మొక్కలను పండించడం ద్వారా అధిక ఆదాయం పొందాలని సూచించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు సంబంధించిన ప్రదర్శన స్టాళ్లను తిలకించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మాత్యులతో పాటుగా మంత్రులు కొండా సురేఖ ,ఎంపీ కావ్య శాసనసభ్యులు శ్రీహరి వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్ , డా.బి. గోపి, వ్యవసాయ సంచాలకులు వ్యవసాయ శాఖ .ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. చివరి రోజు మే 9న నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో చెరువుల కంపచెట్లు మరియు గుర్రపు డెక్క తొలగింపు సమతుల్య నీటి వినియోగం పై రైతులకు అవగాహనతో ఈ రైతు వారోత్సవ అవగాహన కార్యక్రమాలు ముగుస్తాయి ఈ రైతు వారోత్సవ కార్యక్రమాలు రైతులకు శాస్త్రీయ అవగాహన ఆధునిక సాంకేతిక ఆర్థిక భరోసా అందిస్తూ వ్యవసాయ అభివృద్ధికి దోహదపడుతున్నాయి రైతు సంక్షేమం ద్వారా తెలంగాణ వ్యవసాయ రంగం మరింత బలపడుతుందని ప్రభుత్వం విశ్వసిస్తుంది

## కేంద్రం నిధులతోనే తెలంగాణ బండి నడుస్తోంది

హైదరాబాద్,మే8(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి మోదీ ప్రభుత్వం రూ. వేల కోట్ల నిధులు ఇస్తుందని కేంద్రం హోం శాఖ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆ నిధులతోనే తెలంగాణ అంతో ఇంతో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కేంద్రం నిధులు ఇవ్వకుంటే తెలంగాణ అభివృద్ధి చెందే అవకాశమే లేదన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోఆయన మీడియాతో మాట్లాడారు. దేశ రాజధాని నుంచి తాము నిధులు తెస్తుంటే.. కాంగ్రెస్ వాళ్లు తెలంగాణ సొమ్మును ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు పంపుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని నడుపుకోవడానికి తెలంగాణ సొమ్మును వినియోగిస్తున్నారని ఆరోపించారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కోసం మోదీ హైదరాబాద్ వస్తున్నారని వివరించారు. తమ నినాదం జై శ్రీరాం... జై తెలంగాణతోపాటు ఈ రాష్టాన్ని అభివృద్ధి చేయడమే అని స్పష్టం చేశారు. జై శ్రీరాం.. జై తెలంగాణ నినాదాలతో పరేడ్ బహిరంగ సభ దద్దరిల్లుతుందని చెప్పారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాదిరిగా తనకు దోచుకోవడం తెలియదన్నారు. రైతులకు బేడీలు వేసి అరిగోస పెట్టడం తనకు తెలియదని చెప్పారు. డ్రగ్స్ తీసుకోవడం కూడా తమకు తెలియదని పేర్కొన్నారు. కాళేశ్వరం, ఈ పార్ములా, విద్యుత్ కొనుగోళ్ల అవినీతి వంటివి తమకు తెలియదని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యంగ్యంగా అన్నారు. ఫాంహౌస్ డ్రగ్స్ కేసులు కూడా తమకు తెలియదని చెప్పారు. మంది కొంపలు ముంచడం అసలే తెలియదంటూ కేటీఆర్‌కు చురకలు అంటించారు. నోరు అదుపులోకి పెట్టుకోవాలంటూ కేటీఆర్‌కు ఈ సందర్భంగా బండి సంజయ్ సూచించారు. నీ అహంకారం వల్లే కేసీఆర్ ఫాంహౌస్‌కు పరిమితమయ్యారని చెప్పారు. నీ కార్యకర్తలే కేటీఆర్‌ను చూసి ఆ పార్టీ కార్యకర్తలే అసహ్యించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఏం చేసినా అధికారంలోకి రావడం కల్ల అని కుండ బద్దలు కొట్టారు. ఎప్పుడు ఎన్నికలొచ్చినా తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీయే అని ఆయన జోస్యం చెప్పారు. మోదీ సభ తరువాత రాష్ట్రంలో జరగబోయేది చూడండంటూ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. మే10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదికగా జరిగే ప్రధాని మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# కృష్ణానదీ జలాలతో కొడంగల్ భూములు తడవాలి



మొదటిపేజీ తరువాయి..

శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని సొంత నియోజకవర్గం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. 430 పడకల ఆస్పత్రి నిర్మాణం, దౌల్తాబాద్ వేంకటేశ్వర ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీ మహలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం చేయటం అదృష్టమని చెప్పుకొచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఓవైపు గుడి.. మరోవైపు గడి ఏకమైన ఈ నియోజకవర్గాన్ని నందనవనంగా మార్చటానికి అందరు కలిసి రావటం అభినందనీయమని తెలిపారు. ఆగమశాస్త్ర పండితుడు సుందరవరదాచార్యులు కలలుగన్న గుడి నిర్మాణం సహకారం కావటం సంతోషమని చెప్పారు. తిరుపతిలో ఏ రకమైన పూజలు జరుగుతాయో ఇక్కడ అలాగే పూజలు జరుగుతాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ గుడికి కర్ణాటక, మహరాష్ట్ర నుంచి భక్తులు వస్తారని.. దీంతో కొడంగల్‌కు దేశంలో గుర్తింపు వస్తోందని తెలిపారు. కొడంగల్–నారాయణపేట ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని తెలిపారు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధుల కొరత లేదన్నారు. ఈ ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని.. అనుమతులు వచ్చాయని, ఏడాదిన్నరలోపు పూర్తి చేద్దామని చెప్పుకొచ్చారు. కృష్ణానదీ జలాలతో కొడంగల్ భూములు తడవాలన్నారు. కృష్ణా జలాలు ఇక్కడికి వచ్చే వరకు జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి శ్రీహరిని నిద్ర పోనీయొద్దని స్థానిక నేతలకు సూచించారు. కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ నియోజకవర్గానికి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మంత్రి పదవి దక్కలేదని, ఇప్పుడు కొడంగల్ ఎమ్మెల్యేనైన తనకు సీఎం పదవి దక్కిందన్నారు. కొడంగల్ నుంచే దౌల్తాబాద్, కోస్గి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు.కృష్ణ– వికారాబాద్ రైల్వేలైన్ త్వరలో పూర్తవుతుందని స్పష్టం చేశారు. రేకులపాడు ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమలను ఆరు నెలల్లో ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని అన్నారు. 20 ఎకరాల్లో లగచర్ల వద్ద విద్యాహబ్‌గా మార్చుతున్నామని సీఎం ఉద్ఘాటించారు. ఇక్కడ అనేక విద్యాసంస్దలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాజకీయాలు ఎన్నికల సమయంలో ఉండాలని.. ఆ తర్వాత అందరం కలిసి పనిచేయాలని సూచించారు.

# తొలిదశకు గ్రీన్‌సిగ్నల్

మొదటిపేజీ తరువాయి..

శుక్రవారం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టును ప్రజల భాగస్వామ్యంతోనే అమలు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. అభివృద్ధి పేరుతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రజల ఆస్తులకు నష్టం లేకుండా ప్రాజెక్టును రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అలైన్‌మెంట్ మార్పులు చేసి నిర్మాణాలపై ప్రభావం తగ్గించేలా ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తొలి 5 కిలోమీటర్ల పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను కేబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది. నదిలోని చెత్తను తొలగించి, రివర్ బెడ్ ప్రొఫైలింగ్‌ను ప్రభుత్వం చేపట్టనుంది. వరద నియంత్రణకు రిటైనింగ్ వాల్స్‌ను నిర్మించనున్నారు. మూసీ రెండు వైపులా రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, నీటి నిల్వ కోసం బ్యారేజీలు, రివర్ ఫ్రంట్ అభివృద్ధి వంటి పనులు చేపట్టనున్నారు. నార్సింగి నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఉప్పల్ భగాయత్ నుంచి గౌరెల్లి వరకు విస్తరణకు డీపీఆర్‌ను తయారీకి నిర్ణయం తీసుకున్నారు. ప్రాజెక్టు వివరాలను నగరవ్యాప్తంగా ప్రచారం చేయాలని సబ్ కమిటీ ఆదేశించింది. బస్టాండ్లు, ప్రధాన రోడ్లు, థియేటర్లలో ప్రచార వీడియోలు ప్రదర్శించనున్నారు. 2026 ఆగస్టు నాటికి పనులు ప్రారంభించడం లక్ష్యంగా నిర్ణయించారు. డిసెంబర్ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ సాంకేతిక పర్యవేక్షణకు సహకారం తీసుకోనున్నారు. నిర్మాణాలపై ప్రభావం లేని 5.కి.మీ మేర పనులు ప్రారంభించాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది. నిర్మాణాలపై తక్కువ ప్రభావం పడేలా అలైన్‌మెంట్ మార్చాలని మంత్రులు సూచించారు. మూసీ ప్రాజెక్టు పనులను ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభించి 2027 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా చేపట్టాలన్నారు. వర్షాకాలంలో పనులకు ఆటంకం లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మూసీపై రబ్బర్ డ్యామ్ నమూనాలను ఈ సందర్భంగా ఉపసంఘం పరిశీలించింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక లక్ష్యంతో చేపట్టిన మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు కేవలం ఒక నది ప్రక్షాళన మాత్రమే కాదు, అది ఒక సామాజిక బాధ్యత అని కేబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. అభివృద్ధి అంటే మనుషులను దూరం చేయడం కాదు, వారిని భాగస్వాములను చేయడమేనని చాటి చెబుతూ అధికారులకు కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ ప్రాజెక్టును అత్యంత పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజల్లో ఉన్న ప్రతి అనుమానాన్ని నివృత్తి చేసి, వారిలో పూర్తిస్థాయి విశ్వసనీయత కల్పించేలా అధికారుల కార్యాచరణ ఉండాలని సబ్ కమిటీ ఆదేశించింది. ప్రజల ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని కమిటీ నొక్కి చెప్పింది. ప్రజల ఆస్తులకు, నివాసాలకు కనీస నష్టం కూడా కలగకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచిస్తోంది. ప్రాజెక్టు రూపకల్పనలో భాగంగా ఇప్పటికే ఉన్న నిర్మాణాల పై అతి తక్కువ ప్రభావం పడేలా ఆలైన్ మెంట్‌ను మార్చుకోవాలని కమిటీ సూచించింది. అత్యంత జాగ్రత్తగా ప్రణాళికలు రూపొందించి, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించింది. మూసీ పునరుజ్జీవనం ద్వారా నగరం రూపురేఖలు మారడమే కాకుండా, పరివాహక ప్రాంత ప్రజల జీవనప్రమాణాలు మెరుగుపడుతాయని, ప్రజల భాగస్వామ్యంతోనే ఈ అద్భుత ప్రాజెక్టు సాకారం అవుతుందని, 'అభివృద్ధి – ప్రజా హితం' రెండూ సమాంతరంగా సాగాలని కేబినెట్ సబ్ కమిటి అధికారులకు దిశ నిర్దేశర చేసింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన మూసీ పునర్జీవం ప్రాజెక్టు క్యాబినెట్ సబ్ కమిటి సమావేశం శుక్రవారం ప్రజాభవన్ లో జరిగింది. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లతో కలిసి డిప్యూటి సీఎం ఉన్నత స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు పురోగతి, నిధుల సమీకరణ, నిర్మాణ పనులకు సంబంధించిన క్యాలెండర్ పై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మూసి పునర్జీవన ప్రాజెక్టు 5దశల్లో 55 కిలోమీటర్ల వరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, దీనిలో భాగంగా ఫేజ్ –1 సుమారు 7,055 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టుకు ఆసియా అభివృద్ధి బ్యాంక్ నుంచి నిధులు సమకూర్చు కునేందుకు సాంకేతిక, ఆర్థిక చర్చలు విజయవంతంగా ముగిశాయని అధికారులు మంత్రులకు వెల్లడించారు. ఫేజ్ –1లో భాగంగా హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్, ఉస్మాన్ సాగార్ నుంచి బాపుఘాట్ 21 కిలోమీటర్ల మేరకు నిర్మాణ పనులను ఏటువంటి ప్రభావం లేని తొలి ఐదు కిలోమీటర్ల పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రులు అదేశించారు. మూసీ పునర్జీవనంలో భాగంగా నదిలో ఉన్న చెత్త చెదరాన్ని తొలగించి, పరిశుభ్ర పర్చడం, హైడ్రాలజీ ప్రకారంగా రివర్ బెడ్ ప్రొ÷ల్గ÷లింగ్ చేయడం, వరద నియంత్రణ కోసం రిటైనింగ్ వాల్స్ నిర్మాణం, నదికి రెండు వైపులా రోడ్ల నిర్మాణం, నదికి రెండు వైపులా ప్రధాన మురుగు నీటి కాలువల నిర్మాణాం, నాలాలు ఏర్పాటు, నీటి నిల్వ కోసం బ్యారేజీల నిర్మాణం, రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయడం జరుగుతుందని రూపొందించిన డిపిఆర్ ను మూసి ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ ఈ.వి నర్సింహ్మారెడ్డి మంత్రులకు వివరించారు. ఈస్ట్–టు–వెస్ట్ కారిడార్ లో భాగంగా నార్సింగి –గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేయనున్నామని, ఉప్పల్ భగాయత్ నుంచి గౌరెల్లి వరకు విస్తరణపై డిపిఆర్ తయారీ దశలో ఉందని పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు. మీర్ ఆలం ట్యాంకు పురోగతి పనులను వివరించారు. గాంధి సరోవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు కావాల్సిన భూమిని రక్షణ శాఖ నుంచి బదలాయింపు చేసుకునే అంశంపై చర్చించారు. పర్యావరణానికి సంబంధించిన అన్ని అనుమతులను తీసుకొని ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క అధికారులను అదేశించారు, మూసి ప్రాజెక్టు పునర్జీవనం వల్ల కలిగే ఉపయోగాల గురించి నగరంలో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. బస్టాండ్లు, మెయిన్ రోడ్లు హోర్డింగ్స్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. సినిమా థియేటర్ లో కూడ వీడియోలను ప్రదర్శించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్థిక, అనుమతులు, విభాగాల మధ్య సమన్వయం కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎక్కడా జాప్యం లేకుండా ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. రాజధాని అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు అమలుకు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన గడువును నిర్ణయించిందని వెల్లడించారు. అన్ని రకాల అనుమతులు, విధానపరమైన పక్రియలు పూర్తి చేసుకుని 2026 ఆగస్టు నాటికి పనులు ప్రారంభించాడానికి లక్ష్యంగా పెట్టుకొవాలన్నారు. ఈ బృహత్తర ప్రాజెక్టును డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలన్నారు.. దీనికి సంబంధించిన పూర్తి క్యాలెండర్ ను సమర్పించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. టైంలైన్ నిర్దేశిరచుకొని స్పష్టమైన పురోగతి కనిపించే విధంగా పనుల నిర్మాణం జరుగాలని మంత్రి శ్రీధర్ బాబు అధికారులకు సూచించారు. ప్రజాభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ఎవరికి ఏలాంటి ఇబ్బంది కలుగకుండ నిర్మాణ పనులను సత్వరమే ప్రారంభించి ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో సాంకేతికపరమైన అంశాలలో ఐఐటి, జెఎన్ టియూ సంస్థల నుంచి తగిన సహాకారం తీసుకోవాలని సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రానున్న వర్షకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మాణ పనులకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పని సరిగా పాటించే విధంగా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు.

# మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి మా బాధ్యత

మొదటిపేజీ తరువాయి..

యాత్రకు వెళ్లిన సమయంలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది మృతి చెందిన ఘటనను సీఎం గుర్తు చేసుకున్నారు. ఆ విపత్కర సమయంలో ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందించి, మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం అందించి ఆదుకుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వైట్ కాలర్ ఉద్యోగాల కంటే బ్లూ కాలర్ జాబ్స్‌కు డిమాండ్ ఎక్కువగా ఉందన్నారు. అమెరికా కంటే జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో అపారమైన



అవకాశాలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. ఈ అవకాశాలను మన యువత అందుకోవాలనే ఉద్దేశంతోనే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేసి నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో వేలాది మంది మైనారిటీ సోదరులు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారని, వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుందని సీఎం చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న పాత ఆటోలన్నింటికీ ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేసి, వాటిని ఎలక్ట్రిక్ ఆటోలుగా మారుస్తామని హామీ ఇచ్చారు. దీనివల్ల ఇంధన ఖర్చులు తగ్గి, ఆటో డ్రైవర్ల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ' మాకు హిందూ, ముస్లిం అనే భేదాలు లేవు. అందరూ భాయీ–భాయీగా ఉండాలన్నదే మా ఆకాంక్ష. అయితే, 'సర్ ' పేరుతో కొందరు తెలంగాణలో ఓట్లు తొలగించేందుకు కుట్రలు చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో జరిగినట్లు మన దగ్గర జరగనివ్వకూడదు. ఈ కుట్రలను ప్రజలందరూ కలిసికట్టుగా ఎదుర్కోవాలి. సంక్షేమం, అభివృద్ధిలో మైనారిటీల వాటాను పక్కాగా అమలు చేస్తూ.. తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతా' అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం, అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యా, ఉపాధి రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలని అధికారులను ఆదేశించారు. గంగా–జమునా తెహజీబ్ ప్రతిబింబించేలా రాష్ట్ర సంస్కృతిని చాటిచెప్పాలని సీఎం స్పష్టం చేశారు. మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ కాలేజీల్లో స్కిల్ డెవలప్‌మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మైనారిటీ పాఠశాలల్లో సైతం ఏఐ ఆధారిత బోధనను ప్రవేశపెట్టాలని, తద్వారా విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. గ్రూప్స్ పరీక్షల్లో విజయం సాధించిన మైనారిటీ అభ్యర్థులకు మైనారిటీ సంక్షేమ శాఖలోనే కీలక బాధ్యతలు అప్పగించాలని సీఎం సూచించారు. అలాగే, చదువులో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో మంత్రి అజారుద్దీన్, షబ్బీర్ అలీ,ఎంపిలు అసలదుద్దీన్ ఓవైసీ, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటన తరవాత రాజకీయ మార్పులు

### బీజేపీ అధ్యక్షుడు నారపరాజు రామచందర్‌రావు

హైదరాబాద్,మే8(సాక్ష్యం): ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 10వ తేదీన తెలంగాణలో పర్యటిస్తున్నారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు నారపరాజు రామచందర్‌రావు తెలిపారు. ఈ సభ తర్వాత తెలంగాణ రాజకీయాలు మారబోతున్నాయని పేర్కొన్నారు. ఈ సభ ఏర్పాట్లు అన్ని దాదాపు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. పరేడ్ గ్రౌండ్‌లో మోదీ హాజరయ్యే సభ ఏర్పాట్లను శుక్రవారం రామచందర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రెండు రోజులపాటు పరేడ్ గ్రౌండ్ పరిసర ప్రాంతాలు అన్ని కేంద్ర బలగాల అధీనంలోకి వెళ్తాయని వెల్లడించారు.



గ్రేటర్ ఎన్నికల ముందు మోదీ సభ జరగడం తమ పార్టీకి కలిసి వచ్చే అంశమని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో మోదీ ప్రాధాన్యం చాలా ఉందని ఉద్ఘాటించారు. రెండు లక్షలకు పైగా మందితో ఈ సభ సక్సెస్ కాబోతుందని అన్నారు. బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా మోదీ సభ కోసం తరలి వస్తున్నారని తెలిపారు. ఈ సభ కోసం ప్రత్యేక రైళ్లు, బస్సులను ఏర్పాటు చేశామని రామచందర్‌రావు పేర్కొన్నారు.

సాక్ష్యం



## మంత్రి పొన్నం ప్రభాకర్
# జన్మదిన వేడుకలు: నేతి కార్ సురేష్‌లాల్



**సికింద్రాబాద్, మే 8 (సాక్ష్యం):** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు నగరంలోని మంత్రి క్వార్టర్స్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. తెలంగాణ ప్రభుత్వ ఆర్టీఏ సభ్యులు, సికింద్రాబాద్ అసెంబ్లీ ఏ-బ్లాక్ అధ్యక్షులు నేతి కార్ సురేష్‌లాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు భారీ గజమాల వేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు నర్సింహ, మల్లేష్, విరాట్‌తో పాటు జనరల్ సెక్రటరీ రోషన్ లాల్ మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సురేష్‌లాల్ మాట్లాడుతూ ప్రజాసేవలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్న సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, పార్టీ బలోపేతానికి ఆయన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మంత్రి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.

# జన ఆగ్రహ సభ విజయవంతానికి బీజేపీ బైక్ ర్యాలీ
### - లాలాపేట్ నుంచి భారీగా తరలిన పార్టీ శ్రేణులు



**సికింద్రాబాద్, మే 8 (సాక్ష్యం):** ఈ నెల 10న సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "జన ఆగ్రహ సభ"ను విజయవంతం చేసేందుకు నగర వ్యాప్తంగా బీజేపీ శ్రేణులు విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాయి. సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరై ప్రసంగించనున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో నగరంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో లాలాపేట్ ప్రాంతానికి చెందిన బీజేపీ నాయకులు సుక్క గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వెంకటేష్ గౌడ్, కరుణాకర్, నవీన్ మాల, తరుణ్‌తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. వారు లాలాపేట్ నుంచి భారీ కాన్వాయ్‌గా బయలుదేరి ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌కు చేరుకుని ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జన ఆగ్రహ సభ వేదిక కానుందని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ ప్రసంగాన్ని వినేందుకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బీజేపీ జెండాలతో నినాదాలు చేస్తూ సభ విజయవంతానికి మద్దతు తెలిపారు.

## నూతనంగా డిఆర్వోగా
# బాధ్యతలు స్వీకరించిన వసంత కుమారి



**(సాక్ష్యం) న్యూస్ జయశంకర్- భూపాలపల్లి, మే 8 :** జిల్లా లో నూతనంగా డిఆర్వోగా బాధ్యతలు స్వీకరించిన వసంత కుమారి శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ డిఆర్వో వసంత కుమారికి శుభాకాంక్షలు తెలియజేసి, జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాల అమలులో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. డిఆర్వో వసంత కుమారి జిల్లాలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

# ఘనంగా జరిగిన వరంగల్ ఉమ్మడి జిల్లా ప్లీనరీ





**హనుమకొండ 8 మే (సాక్ష్యం)** హనుమకొండ ప్రెస్ క్లబ్ యందు వరంగల్ ఉమ్మడి జిల్లా ప్లీనరీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హాజరైన మాట్లాడుతూ 12వ తారీకు జలవిహార్ నెక్లెస్ రోడ్ హైదరాబాదులో తెలంగాణ జన సమితి పార్టీ నాల్గవ ప్లీనరీ నిర్వహిస్తామని అన్నారు హైదరాబాద్లో జరుగు ప్లీనరీలో తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమకారులు మేధావులు విద్యార్థులు హాజరు కావాలంటూ గత ప్రభుత్వం లో జరిగిన అన్యాయాలపై విమర్శించారు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజకీయ పార్టీలకు ప్రజా సంఘాలకు స్వేచ్ఛ ఉందన్నారు కాంగ్రెస్ పార్టీలోనే ప్రజా తెలంగాణ ఆకాంక్ష నెరవేరుతుందన్నారు ప్రభుత్వంలో తెలంగాణ జన సమితి పార్టీకి భాగస్వామ్యం కల్పిస్తుందని అన్నారు. ఉమ్మడి జిల్లా వరంగల్ ప్లీనరీలో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్లీనరీ తీర్మానాలను ప్రవేశపెట్టారు అందులో గ్రీన్ ఫీల్డ్ బాధ్యుల నష్ట పరిహారం చెల్లించాలని రైతుల కష్టాలకు నష్టాలకు పరిహారం వడగాళ్ల వర్షాల వల్ల ద్వారా నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని ఎయిర్పోర్ట్ ద్వారా భూములు నష్టపోయే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని మొదలగు తీర్మానాలపై ప్రభుత్వం స్పందించాలని అదేవిధంగా ఎన్నికలలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు తెలంగాణ జన సమితి పార్టీ పేద బడుగు ప్రజల సమస్యలపై స్పందిస్తుందని అన్నారు ఈ ప్లీనరీలో తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ హనంకొండ జిల్లా అధ్యక్షులు చిల్ల రాజేంద్రప్రసాద్ భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు రత్నం కిరణ్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలిషాల రాజేష్ చిర్ర శ్రవణ్ కుమార్ బోనగాని రవీందర్ గుంటి రామచందర్ మహమ్మద్ సందాని సోల్తి సాయికుమార్ సాంబరాతి మల్లేశం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు, మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
### - భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

**(సాక్ష్యం) న్యూస్ రేగొండ, మే 8 :** శ భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలంలో కొడవటంచ గ్రామంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజా పాలన బి ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో జరిగిన పశుసంవర్ధక చికిత్స అవగాహన శిబిరం, రైతు వారోత్సవం, రైతు వారం నీటిపారుదల శాఖ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు, పాడి పశువుల పెంపకదారులు మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. పాడి పశువులలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స, మేలు జాతి దూడల పెంపకం కోసం లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భాదారణ చేయించుకోవాలని రైతులకు సూచించారు. అలాగే రైతు వారోత్సవం కార్యక్రమంలో భాగంగా చెరువుల్లో కలుపు నివారణ, చేపల వ్యాధుల నిర్వహణ, చేపల ఉత్పత్తి పెంపు చర్యలు చేపట్టాలని తెలిపారు. రైతు వారం కార్యక్రమంలో భాగంగా నీటిపారుదల గేట్ల నిర్వహణ, ఎత్తిపోతల పథకాల మరమ్మత్తులు, కాలువలలో పూడిక తొలగింపు, జమ్ము కంపచెట్ల తొలగింపు వంటి పనులను సమర్థవంతంగా చేపట్టాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కిష్టయ్య, కొడవటంచ ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు ,ప్రజాప్రతినిధులు, రైతులు, మత్స్యకారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రాణహిత-చెవెళ్లను నిర్వీర్యం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం
### - మంత్రి వివేక్ వెంకటస్వామి - తుమ్మిడిహెట్టి ద్వారా ఉత్తర తెలంగాణకు మళ్లీ జీవం పోస్తాం








**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా)(సాక్ష్యం), మే 8:** తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును కావాలనే బలహీనపరచి, కేవలం కమిషన్ల కోసమే మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఉత్తర తెలంగాణకు జీవనాడిగా నిలిచే ప్రాణహిత-చెవెళ్ల ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. శుక్రవారం మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించిన మంత్రి వివేక్ వెంకటస్వామి అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రాణహిత నదికి జలహారతి ఇచ్చి, శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ, ప్రాణహిత-చెవెళ్ల ప్రాజెక్టు పనుల కోసం అప్పటికే సుమారు రూ.1100 కోట్లు ఖర్చు చేసి, భారీ స్థాయిలో పనులు పూర్తి చేశారని తెలిపారు. మరో రూ.25 వేల కోట్లు కేటాయించి ఉంటే ప్రాజెక్టు పూర్తయ్యేదని అన్నారు. కాకా వెంకటస్వామి గారు ఉత్తర తెలంగాణలో నీటి సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రాంతానికి ప్రాజెక్టు అవసరమని భావించారని గుర్తుచేశారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఈ అవసరాన్ని గుర్తించి ప్రాణహిత-చెవెళ్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని పేర్కొన్నారు. తదుపరి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ కాలంలో ప్రాజెక్టు ఎత్తును 152 మీటర్లుగా నిర్ణయించే దిశగా ఒప్పందం జరిగిందని తెలిపారు. దాంతో మహారాష్ట్రలో సుమారు 5 వేల ఎకరాల ముంపు ఉండేదని, అందుకు పరిహారంగా రూ.5 వేల కోట్లు చెల్లిస్తే సరిపోయేదని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టు ఎత్తును 148 మీటర్లకు తగ్గించి ప్రాణహిత-చెవెళ్లను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. కేవలం కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని, దాని ద్వారా కొంతమంది కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చారని విమర్శించారు. ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్టును ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డితో కలిసి పరిశీలించామని, శాస్త్రవేత్తలు కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారని తెలిపారు. భారీ వ్యయంతో కేవలం 60 టీఎంసీల నీటిని మాత్రమే ఎల్లంపల్లికి తరలించారని, అందుకు రూ.3 వేల కోట్ల వరకు విద్యుత్ బిల్లులు వచ్చాయని పేర్కొన్నారు. రూ.35 వేల కోట్ల ప్రాజెక్టును లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టుగా మార్చారని ఆరోపించారు. కేసీఆర్ తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించిన మంత్రి, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తర తెలంగాణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తుమ్మిడిహెట్టి ద్వారా 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టును పునరుద్ధరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుమ్మిడిహెట్టికి వచ్చి ప్రాజెక్టుకు సంబంధించిన కార్యక్రమాలను ప్రారంభిస్తారని వెల్లడించారు. తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధులంతా కలిసి, ముఖ్యంగా బీజేపీ నాయకులు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో చర్చించి 150 మీటర్ల ఎత్తుకు అనుమతి పొందేలా కృషి చేయాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండె విఠల్, ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, పాల్వాయి హరీష్ బాబు, జిల్లా కలెక్టర్ హరిత, ఎస్పీ నిఖిత పంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ కంపనీల మార్గదర్శకాలు పాటించాలి



**కరీంనగర్ (సాక్ష్యం), మే 8:** పశ్చిమాసియాలో ఏర్పడిన యుద్ధం నేపథ్యంలో మనకు రావాల్సిన ముడి చమురు దిగుమతుల విషయంలో ఏర్పడిన ప్రతిష్టంభన వల్ల వంట గ్యాస్ సరఫరాలో కొన్ని ఆటంకాలు ఏర్పడ్డాయని, నిజమైన వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయాలనే సంకల్పంతో వందశాతం డిజిటల్ బుకింగ్×ఎ=ా,ాా కలిగివున్న కస్టమర్లకు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని ఐఓసియల్ కరీంనగర్ విక్రయ విభాగం ఒకటి అధికారి క్రిష్ణచైతన్య తెలిపారు. శుక్రవారంనాడు కరీనగర్ త్రిధ హోటల్ వేడుకల మందరంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇండేన్ డీలర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మార్చిలో యద్ద ప్రారంభంలో రీపీల్ బుకింగ్ గణనీయంగా పెరిగిందని ఆయిల్ కంపనీల సమర్థ చర్యల వల్ల బ్యాక్లాగ్ తగ్గిందని వివరించారు. పట్టణ ప్రాంతాలలో 25 రోజులు గ్రామీణ ప్రాంతాలలో 45 బుకింగ్ వ్యవధిని విధానాన్ని అన్ని ఆయిల్ కంపనీలు పాటిస్తున్నాయని చైతన్య వివరించారు.. సంక్లిష్టమైన సమయంలో అందించే వంటగ్యాస్ సిలిండర్లను జాగ్రత్తగా వాడాలని సూచించారు. ఇండేన్ డీలర్లు సిలిండర్లు అందించే క్రమంలో ఆయిల్ కంపనీలు ప్రతిపాదించిన ప్రీడెలివరి చెక్స్ (ముందస్తు తనిఖీలు) విధిగా డెలివరీ సిబ్బంది చేయాలని ఇందులో కస్టమర్లకు జారీ చేసే సిలిండర్ల సీలును వారి ఎదుట తొలగించి ఓ రింగ్ స్థితి, సిలిండర్ తూకం వేయడం,సిలిండర్ స్థితిగతులు పరిశీలించి గ్యాస్ ప్రమాదాల నివారణకు చొరవ చూపాలని కోరారు. సిలిండర్ల జారీకి ఈకైవైసి తప్పని సరి కేవైసి లేకుంటే కనెక్షన్ల రద్దుకు అవకాశం వుందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ యల్పీజి డీలర్ల సంఘం మాజీ కార్యదర్శి పి.వి.మదన్ మోహన్ కరోనా కష్ట కాలంలో కస్టమర్లకు ఏ విధంగా అయితే సేవలు అందించారో సంక్లిష్టమైన యుద్ధ సమయంలో కంపనీ జారీ చేసిన సిలిండర్లు సీనియారటీ పద్ధతి ప్రకారం అందించడం, ఓటిపి విధానం గట్టిగా అమలు చేయడం లాంటి చర్యలు,పూర్తిగా ఇంటి వద్దనే సిలిండర్లు అందించే చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయని తెలిపారు. కష్టకాలంలో కంపనీలకు బాసటగా నిలిచిన కస్టమర్లకు ధన్యవాదాలు తెలిపారు. గత నాలుగు సంవత్సరాల కాలంగా పని చేసి పదోన్నతిపై ముంబాయి ఐఓసియల్ కేంద్ర కార్యలయానికి బదిలీ అయిన మిట్ట మహేశ్ స్థానంలో చైతన్య ఈ ప్రాంత అధికారిగా భాద్యతలు స్వీకరించారని మదన్ మోహన్ తెలిపారు. తెలంగాణ వంట గ్యాస్ డీలర్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీచరణ్ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు ఇతర జిల్లాలకు ఏకీకృత విధానంలో ఐఓసియల్ సిలిండర్లు సరఫరా చేసే విధంగా క్రుషి చేస్తున్నామనిఈ విషయంలో కంపనీలపై ఒత్తిడిని పెంచుతున్నామని తెలిపారు. సభాధ్యక్షులు బొమ్మ రాధ క్రిష్ణ మాట్లాడుతూ యల్పీజి సరఫరా విధానంలో వచ్చిన మార్పులవల్ల ట్రక్ రవాణాదారులకు ఆదాయాలు గణనీయమైన సంఖ్యలో పడిపోవడం వల్ల సిలిండర్ల సరఫరా కొంత మందగించడం జరిగిందని ఈ విషయంలో కంపనీ చొరవ చూపాలని, బుకింగ్ ప్రకారం సిలిండర్ల పంపే విధంగా అధికారులు చొరవచూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డీలర్లు శ్రీధర్ పనకంటి,రాంరెడ్డి, ప్రవీణ్,భాస్కర్,దామోదర్ రావు,వీరన్న,రాజిరెడ్డి,భాగ్యలత,మీరాబాయి,భవాని, సాఫ్ట్ వేర్ ప్రొవైడర్లు హనుమంతు, శివ, అగిస్టన్, ప్రభుతులు పాల్గొన్నారు.

# " జగన్ గుండెల్లో రైళ్లు "..ధర్మ యుద్ధం మొదలైంది..!
### - జగన్ నిరంకుశ గత ఐదేళ్ళ పాలన పై సమరశంఖం..! - విశ్రాంత డిజిపి ఏబీ వెంకటేశ్వరరావు ప్రత్యక్ష యుద్ధానికి సై..!
### - "ప్రజల కోసమే..బాధితుల పక్షానే.." నినాదంతో రానున్న నూతన రాజకీయ పార్టీ..!



**మార్కాపురం జిల్లా బ్యూరో : సాక్ష్యం** జగన్ రెడ్డి గడిచిన 5 ఏళ్ల అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ఓ ఖాకీ యోధుడు ఖడ్గం దూస్తున్నాడు..! 35 ఏళ్లు నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన విశ్రాంత ఇంటెలిజెన్స్ డిజిపి " జగన్ బాధితుల పక్షాన " నిలబడి ప్రత్యక్ష రాజకీయ యుద్ధానికి సిద్ధమయ్యారు.

**జగన్ కక్షకు బలైన ఆఫీసర్..ఇప్పుడు జగన్ కే సవాల్..!**
తప్పుడు కేసులతో తనను 4 ఏళ్లు వేధించి, సస్పెండ్ చేసి,సర్వీస్ మొత్తం అప్రతిష్ఠపాలు చేయాలని చూసిన జగన్ ప్రభుత్వం పై ఏబీ వెంకటేశ్వరరావు న్యాయపోరాటం చేసి కోర్టు ద్వారా క్లీన్ చిట్ తెచ్చుకున్నారు."నన్నే ఇంత వేధించిన వాళ్లు,సామాన్యుడిని బతకనిస్తారా..?" అనే ఆవేదనతో,తనలాంటి వేలాది మంది బాధితుల కన్నీళ్లు తుడవడానికే ఖాకీ చొక్కా విప్పి,ప్రజా క్షేత్రంలోకి దిగుతున్నారు.

**" ఇది ఎన్నికల యుద్ధం కాదు..ధర్మ యుద్ధం "**
విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, త్వరలోనే విజయవాడ వేదికగా లక్షలాది మంది బాధితుల సమక్షంలో ఏబీ వెంకటేశ్వరరావు నూతన రాజకీయ పార్టీని ప్రకటించబోతున్నారు.పార్టీ ప్రధాన ఎజెండా ఒక్కటే " జగన్ పాలనలో అన్యాయమైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడం "లో ముఖ్యభూమిక పోషిస్తుంది..

**జగన్ పాపాల చిట్టా విప్పుతాం ఏబీ వెంకటేశ్వరరావు..!**
అక్రమ కేసుల భరతం కోడికత్తి శ్రీను నుంచి సామాన్య కార్యకర్త వరకు..తెదేపా,జనసేన నేతల పై పెట్టిన తప్పుడు కేసుల లిస్ట్ బయటపెడతాం.. భూ దోపిడీ బట్టబయలు వైసీపీ నేతలు కబ్జా చేసిన భూముల లెక్కలు,అసైన్డ్ భూముల కుంభకోణం ప్రజల ముందు ఉంచుతాం. ఉద్యోగాల మోసం " 13 లక్షల ఉద్యోగాలు " అని చెప్పి 1.3 లక్షలు కూడా ఇవ్వని మోసాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్తాం.. 7816020048 - బాధితుల అస్త్రం జగన్ బాధితులు ఎవరైనా ఈ నెంబర్‌కు కాల్ చేస్తే,
ఏబీ వెంకటేశ్వరరావు టీమ్ లీగల్‌గా,పొలిటికల్‌గా అండగా ఉంటుంది.

**" జగన్ ఇక శాశ్వతంగా ఇంటికే " అంటున్న ప్రజలు..?**
ఒక డిజిపి స్థాయి అధికారి,ప్రభుత్వ లో గుట్టులన్నీ తెలిసిన వ్యక్తి,వ్యవస్థను లోపలి నుంచి చూసిన వాడు..ఇప్పుడు జగన్ పై యుద్ధం ప్రకటించడంతో వైసీపీ శిబిరంలో కలకలం మొదలైంది." ఇన్నాళ్లు అధికారంతో ఆడుకున్నారు.ఇక ఏబీ వెంకటేశ్వరరావు ఇంటెలిజెన్స్ ముందు జగన్ ఆటలు సాగవు " అని ప్రజలు బాహాటంగా చెప్పుకుంటున్నారు.

**ప్రజల కోసమే..ప్రజా తీర్పు కోసమే..?**
ఏబీ వెంకటేశ్వరరావు మాటల్లోనే చెప్పాలంటే " నాకు పదవులు కొత్త కాదు.జగన్‌లాంటి వాళ్లను ఎదిరించడం కొత్త కాదు.ప్రజల కన్నీళ్లు తుడవడం కోసం నా చివరి శ్వాస వరకు పోరాడతాను.ఇది నా శపథం " "ధర్మ యుద్ధం మొదలైంది" "జగన్ గుండెల్లో రైళ్లు" పరిగెత్తిస్తా," యూనిఫామ్‌లో ఉన్నప్పుడు జగన్ బాధితులను కాపాడలేకపోయాను..ఇప్పుడు ప్రజాక్షేత్రంలో కాపాడతాను.

# కల్లాల నుండి ధాన్యం, మక్కలను త్వరిత గతిన మిల్లులకు తరలించాలి
### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**(సాక్ష్యం) న్యూస్ జయశంకర్- భూపాలపల్లి, మే 8 :** కల్లాల నుండి ధాన్యం, మక్కలను త్వరిత గతిన మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిట్యాల మండలం దూత్ పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని లారీ ల పైనే ఆధార పడకుండా అధికారులు కొద్ది మొత్తం ఉంటే ట్రాక్టర్ ల ద్వారా మ్యాపింగ్ చేసిన మిల్లుకు తరలించాలని తెలిపారు. వాతావరణ సూచనల ప్రకారం కల్లాలలో గన్ని సంచులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం చిట్యాల మండల శివారులోని బాల మురుగన్ పత్తి మిల్లును పరిశీలించి మక్కలు నిల్వ చేసుకునే విధానం పరిశీలించి వే బ్రిడ్జిని తనికి చేశారు. ఓ పి ఎం ఎస్ లో నమోదు ఎంటర్ అవడం లేదన్న సమస్యను రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పత్తి మిల్లు లో నిల్వ చేసే మక్కలను వర్షానికి తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొన్ని చోట్ల ఆన్లైన్ లో మక్క రైతుల వివరాలు ఓపిఎంఎస్ చూపించడం లేదని రైతులు జిల్లా కలెక్టర్ కు తెలుపగా వ్యవసాయ శాఖ అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రాప్ బుకింగ్ సక్రమంగా జరగక పోతే రైతులు ఇబ్బందులు పడవలసి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి మక్కా రైతుల పంట వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. మక్కలు అమ్ముకునే రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు.

## తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య




**యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్** రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని లితెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య సందర్శించారు.ఆలేరు నియోజకవర్గం లోని మోటకొండూరు మండల కేంద్రంలో ఈ మధ్య మంజూరైనటువంటి తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణం,అక్కడే జరిగే కార్యకలాపాలు ఎలా ఉ ండబోతోందో పూర్తి స్థాయిలో పైలెట్ పాఠశాలలో పర్యవేక్షించారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో ఆధునిక వసతులతో ఆంగ్ల మాధ్యమంలో నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యను అందిస్తున్న విధానాన్ని పరిశీలించారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్న ఈ పాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, క్రీడా మైదానం, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, కార్పొరేట్ పాఠశాల తరహా బోధన విధానం, ప్రీ-ప్రైమరీ విద్యార్థుల కోసం ప్రత్యేక ఆట వస్తువులు, ఆధునిక ఫర్నిచర్ వంటి సౌకర్యాలను ఆయన కలియ తిరిగి పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సకల సౌకర్యాలు కల్పిస్తూ పాఠశాలను అభివృద్ధి చేస్తున్న నిర్వాహకులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కూడా కార్పొరేట్ స్థాయి విద్య అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు.ఇలాంటి గొప్ప పాఠశాలను ఆలేరు నియోజకవర్గం లోని మోటకొండూరు మండలానికి ఇవ్వడం, చాలా సంతోషకరమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యా విధానం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ప్రభుత్వ, ప్రైవేట్ అనే తేడా లేకుండా ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలని, అలాంటి లక్ష్యంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ పనిచేయడం సంతోషకరమన్నారు. విద్యార్థుల్లో చదువుతో పాటు క్రీడలు, సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యం ఇవ్వడం మంచి పరిణామమని తెలిపారు.

## పశు ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సత్య శారద



**వరంగల్,08 మే(సాక్ష్యం)** శుక్రవారం'99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' సందర్భంగా రైతు వారంలో భాగంగా ఫోర్ట్ వరంగల్‌లో నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాడి పశువులకు గర్భకోశ చికిత్సలు, లేగ దూడలకు ఏలిక పాముల మందులు అందించడంతో పాటు రైతులకు 75 శాతం సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా పశు వ్యాధులు, లేగ దూడల పోషణ, పశుగ్రాసాల పెంపకం మరియు వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. జిల్లాలోని 13 మండలాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించగా, మొత్తం 685 పశువులకు గర్భకోశ చికిత్సలు, 222 లేగ దూడలకు ఏలిక పాముల మందులు, మినరల్ మిక్సర్ పంపిణీ చేయడంతో పాటు 490 కేజీల పశుగ్రాస విత్తనాలు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా 407 మంది రైతులు లబ్ధి పొందారు. ఈ కార్యక్రమంలో ఫోర్ట్ వరంగల్ రెండు డివిజన్ల మాజీ కౌన్సిలర్లు, జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖాధికారి డా. బాలకృష్ణ, డా. రవీంద్ర, డా. కిరణ్ కుమార్, డా. ఝాన్సీ, డా. రాధిక, వ్యవసాయ శాఖ అధికారులు, డిపార్ట్మెంట్ సిబ్బంది గోపాలమిత్రలు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవుల హక్కుల రక్షణకు సంపూర్ణ మద్దతు

– ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం



**వరంగల్,08 మే(సాక్ష్యం)** తెలంగాణ వరంగల్ దళిత క్రిస్టియన్ సొసైటీ ప్రెసిడెంట్ గంధం అరుణ్ జేమ్స్ సెక్రెటరీ ఎమ్మెస్ రాజు ల ఆధ్వర్యంలో వరంగల్లోని అబ్బుస్ ఫంక్షన్ హాల్లో జరిగిన దళిత క్రైస్తవుల అవగాహన సదస్సు నిర్వహించి దళిత క్రిస్టియన్లు ఎదుర్కొంటున్న సమస్యలపై సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరామ్ మాట్లాడుతూ రాజ్యాంగ సవరణ చేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ఈ పోరాటంలో తన పూర్తి మద్దతు ప్రకటించారు. దళిత క్రైస్తవులకు మద్దతు ప్రకటించిన కోదండరాం ని కలిసి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జన్ను శ్యామ్, కరుణాకర్, సుమియోన్ పాల్,పోలపాక అనిల్, రాజా, రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## ఆండాళ్ అమ్మవారి ఊశీజల్ సేవ





**యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్.** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామి అమ్మవార్లకు నిత్య కైంకర్యాలు, అమ్మవారికి ఊశీజల్ సేవ పర్వాలను అర్చకులు శాస్త్రోక్తంగా చేపట్టారు. సాయంత్రం ఆలయంలో ఆండాళ్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ఉంజల్ సేవ నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు.వివిధ రకాల పూలతో, తులసి దళాలతో,పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు ఊంజల్ సేవలో, కొలువై ఉన్న ఆండాళ్ అమ్మవారికి హారతినిస్తూ కీర్తన చేశారు. వేద మంత్రోచ్చారణల మధ్య మంగళవాయిద్యాల సన్నాయి మేళంనడుమ అమ్మవారికి ఉంజల్ సేవ మహోత్సవం కోలాహలంగా నిర్వహించారు. మొదటగా శ్రీ మన్యు సూక్త పారాయణం జరిపారు. ప్రత్యేకంగా బంగారంతో తయారుచేసిన 108 పుష్పాలను శ్రీవారి సన్నిధిలో ఉంచి వాటితో అర్చన జరిపారు. తిరువీధి సేవ అనంతరం అమ్మవారిని ఆలయంలోని అద్దాల మండపంలోని ఉయ్యాలలో శయనిపు చేయించారు. గంట పాటు వివిధ రకాల పాటలతో అమ్మవారిని కొనియాడుతూ, లాలి పాటల కోలాహలం కొనసాగింది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శ్రీ స్వామి అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

## గుడిబండలో చలివేంద్రం ప్రారంభం

సర్పంచ్ మందుల నాగయ్య



**కోదాడ మే 8, (సాక్ష్యం)** గుడిబండ గ్రామ పంచాయతీ దగ్గర వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ మందుల నాగయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చలివేంద్రాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమం లో ముఖ్య అతిధులు గా డీఎల్‌పీఓ, ఎంపీఓ రాంబాబు, ,ఉప సర్పంచ్ ఇర్ల జయసింహా రెడ్డి గారు,సెక్రటరీ, వార్డు మెంబర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కాపురం జిల్లా ఉత్తదేనా..? కాంగ్రెస్ డైనమిక్ లీడర్ షేక్ సైదా ఫైర్

– " ప్రకటనలు తప్ప పనులు శూన్యం " – ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పై షేక్ సైదా ధ్వజం..!



**మార్కాపురం జిల్లా బ్యూరో : సాక్ష్యం** "మార్కాపురం జిల్లా ప్రకటించారు సరే...మరి బడ్జెట్ ఎక్కడ..? పరిపాలన విభాగాలు ఎందుకు ఏర్పాటు చేయలేదు..?అంటూ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం ఉ మార్కాపురం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు,డైనమిక్ లీడర్ " షేక్ సైదా " ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. శుక్రవారం మార్కాపురం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పక్షపాత బుద్ధిని ఎండగట్టారు..!

**షేక్ సైదా ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్నికీ సూటి ప్రశ్నలు..?**

"జిల్లా ప్రకటించారా..?మరి బడ్జెట్ కేటాయించారా..? – ఉత్త ప్రకటనలతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. "పరిపాలన విభాగాలు ఎందుకు పూర్తిస్థాయిలో ఏర్పాటు కాలేదు..?జిల్లా అయ్యి నెలలు గడుస్తున్నా కలెక్టరేట్,ఎస్పి ఆఫీస్,ఇతర జిల్లా స్థాయి పలు పరిపాలన శాఖలు ఎందుకు లేవని నిలదీశారు..?'అధికారులు ఎక్కడ..?సోమవారం ఒక్కరోజు తప్ప మిగిలిన 6 రోలు మార్కాపురం జిల్లా స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండరా..? మిగిలిన రోజులు ప్రభుత్వం సెలవు ప్రకటించిందా..?అని ఎద్దేవా చేశారు..!"ఇది పక్షపాతం కాదా..?కొత్త జిల్లాలకు నిధులు ఇచ్చి,మార్కాపురం ను మాత్రం గాలికి వదిలేశారని ఆరోపించారు..?

**" ప్రజలు గమనిస్తున్నారు " సైదా వార్నింగ్..!**

"ఎన్నికల ముందు హడావిడిగా జిల్లా ప్రకటించి,ఇప్పుడు పట్టించుకోవడం లేదు. ఇది ప్రజలను వంచించడమే.మార్కాపురం ప్రజల ఉసురు తప్పక తగులుతుంది " అని షేక్ సైదా హెచ్చరించారు.

**కాంగ్రెస్‌లోకి వలసల జోరు..!**

సైదా గారి నాయకత్వానికి,పోరాట పటిమకు ఆకర్షితులై పలువురు తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీల నుండి స్వచ్ఛందంగా కొందరు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. " ప్రజా సమస్యల పై పోరాడే నాయకుడు సైదా " అని వారందరూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా అధ్యక్షురాలు షేక్ రిహానా భాను,మార్కాపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ విభాగాల జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ వలి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డుపై ప్రమాదాల నియంత్రణకు చర్యలు: ఎస్పీ జానకి




**మహబూబ్‌నగర్, మే 8 ( సాక్ష్యం బ్యూరో )** మహబూబ్‌నగర్ పట్టణ పరిధిలోని బైపాస్ రోడ్డుపై తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీ దరావత్ జానకి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రమాదాలకు గల కారణాలను ప్రత్యక్షంగా పరిశీలించిన ఆమె, అనంతరం పోలీసు అధికారులు మరియు నేషనల్ హైవే అథారిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రహదారిపై ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం, రాత్రి వేళల్లో వాహనదారులకు స్పష్టంగా కనిపించే విధంగా రేడియం స్టిక్కర్లు అమర్చడం, వేగ నియంత్రణ చర్యలు చేపట్టడం, డివైడర్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, ప్రమాదకర మలుపుల వద్ద ప్రత్యేక గుర్తులు ఏర్పాటు చేయడం వంటి చర్యలను వెంటనే అమలు చేయాలని సూచించారు. అలాగే వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ పేర్కొన్నారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే అధిక శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యమని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఎస్పీ జానకి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం త్వరలో పాదయాత్ర: శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్‌నగర్, మే 8 ( సాక్ష్యం బ్యూరో )** మహబూబ్ నగర్ మండల పరిధిలోని రాంరెడ్డి గూడెం మిల్లు వద్ద వడ్లు అమ్మకం కోసం వాహనాల్లో ధాన్యం సంచులు పెట్టుకొని ఎదురు చూస్తున్న రైతులతో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. రైతుల్లో భరోసా నింపేందుకు త్వరలో పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై త్వరలోనే పూర్తి ప్రణాళిక విడుదల చేస్తామని తెలిపారు. పాదయాత్ర ద్వారా ప్రతి రైతును కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మోసాలను వివరిస్తామని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి, సకాలంలో యూరియా, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి, రైతు బంధు విడుదల చేయాలి, పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు మరణిస్తే రైతు బీమా అమలు చేయాలని, పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. రైతుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వంపై ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రజా సమస్యలను వదిలేసి సర్పంచులు, కార్పొరేటర్లు, ఇతర నాయకులను డబ్బులతో కొనుగోలు చేయాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు.రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వంతో కొనుగోళ్లు జరిపించే వరకు పోరాటం కొనసాగిస్తామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్ వరంగల్ సభ ప్రకటించిన వెంటనే ప్రభుత్వం పాత విధానంలో పంట కొనుగోళ్లు ప్రారంభించిందని అన్నారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల మిల్లర్లు రైతుల వద్ద నుంచి అధిక తరుగు తీసుకుంటున్నారని, రెండు నుంచి మూడు కిలోల వరకు తరుగు తీస్తున్నట్లు రైతులు చెబుతున్నారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సార్లు రైతు బంధు ఇవ్వకుండా ఎగ్గొట్టిందని, వ్యవసాయానికి సరిపడా విద్యుత్, యూరియా అందించలేదని విమర్శించారు. రైతులు కష్టపడి పంట పండించినా ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయడం లేదని అన్నారు. అరకొర కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తరువాత ఎత్తివేసిందని, దీంతో రైతులు మిల్లుల వద్ద తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రైవేట్ వ్యాపారులు 40 కేజీలకు మూడు నుంచి నాలుగు కిలోల వరకు తరుగు తీస్తూ రైతులను నష్టపరుస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కల్లాల వద్దే వడ్లు కొనుగోలు చేశామని, తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో సకాలంలో డబ్బులు జమ చేశామని గుర్తుచేశారు. రైతు వారోత్సవాలు ఎందుకు నిర్వహిస్తున్నారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల వడ్లు కొనకపోవడానికా, యూరియా ఇవ్వకపోవడానికా, కరెంటు సరఫరా చేయకపోవడానికా, పాలమూరు ప్రాజెక్ట్ పూర్తి చేయకపోవడానికా వారోత్సవాలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా నాయకులను డబ్బులతో కొనుగోలు చేయాలని చూడటం మంచి పద్ధతి కాదని అన్నారు. రైతులు, ప్రజలు, విద్యార్థులను డబ్బులతో కొనలేరని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై పోరాటం చేసి ప్రభుత్వాన్ని మెడలు వంచించి పరిష్కారం సాధిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకుతోటపల్లిలో ప్రజాపాలన పశు వైద్య శిబిరం

– మండల పశువైద్యాధికారి వెంకట్





**డిండి. సాక్షం న్యూస్ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కందుకూరు గ్రామ ఆవాస గ్రామమైన ఆకుతోటపల్లిలో పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కందుకూరు గ్రామ సర్పంచి నారీమల్ల కొండల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ రైతుల శ్రేయస్సుకోసం పసుసంపదను కాపాడుట కోసం గ్రామాలలో ఈ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. శిబిరంలో 35 గేదెలకు గర్భకోశ వ్యాధుల చికిత్స, చూడి పరీక్షలు మరియు 30 మేలు జాతి దూడలకు నట్టల నివారణ చికిత్సలు నిర్వహించామని అన్నారు. రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశు సంపదను కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తౌక్లాపూర్ పశువైద్యాధికారి డాక్టర్ రవి, పశువైద్య సిబ్బంది తిరుపతయ్య, గోపాల్ మిత్ర శ్రీనివాసరెడ్డి, గ్రామ రైతులు ఉప్పుగంటి అంజలరావు, జగన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకందుకూరులో దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు



**యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్..** యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ ఆలయంలో, పోచమ్మ ఆలయంలో దుర్గమ్మ పోచమ్మ దేవత విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉ దయం నుండే హోమం, యాగాలు నిర్వహించారు. ఉదయం నుండి ఆయా పూజా కార్యక్రమాలు నిర్వహించి దేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా జరిపారు ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున దేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులకు భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద కందుకూరు గ్రామ సర్పంచ్ గుండ్లపల్లి మంగమ్మ వెంకటేష్ గౌడ్, ఉపసర్పంచ్ సీసా రమేష్ గౌడ్, గుజ్జ బలరాం, సీస నగేష్, గుండ్లపల్లి స్వామి గౌడ్, సీస నరసింహులు గౌడ్, గ్రామ ప్రజలు, పలువురు జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రెడ్ల కుంటలో పశువైద్య శిబిరం



**కోదాడ మే 8, (సాక్ష్యం)** 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 90 రోజుల కార్యచరణలో భాగంగా, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రెడ్లకుంట గ్రామంలో శుక్రవారం సమగ్ర పశువైద్య అవగాహన శిబిరం నిర్వహించబడింది. సర్పంచ్ పోలంపల్లి కుటుంబరావు ప్రారంభించి మాట్లాడారు. పాడి రైతులు ఉచిత పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లెల ప్రసాదరావు, మండల వెటర్నరీ సర్జన్ శ్రీనివాస్, వెటర్నరీ డాక్టర్ అరుణ, గోపాలమిత్రలు ప్రసాదు, మల్ల ఆదినారాయణ, గ్రామ పెద్దలు చిత్తూరు పిచ్చయ్య, మల్లెల రామారావు మరియు ఇతర గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

## కూచిపూడి తండా గ్రామ పంచాయితీలో వడదెబ్బపై అవగాహన కార్యక్రమం



**కోదాడ మే 8, (సాక్ష్యం)** కూచిపూడి తాండా గ్రామ పంచాయితీ పరిధిలో ఎన్ఆర్ఈజీఏస్ పనులు నిర్వహిస్తున్న కార్మికులకు వడదెబ్బ నివారణపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హాజీ నాయక్, ఉ పసర్పంచ్ సీతా మహాలక్ష్మి కుమారస్వామి, వార్డు సభ్యులు శారద మోహన్ రావు పాల్గొన్నారు. అలాగే వైద్యశాఖ తరఫున గ్రామ పంచాయితీ ఏఎన్ఎం గోపమ్మ, ఆశా వర్కర్ సుశిలా హాజరై ప్రజలకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బాదావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## గౌరాయిపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం







**యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్..** శుక్రవారం రోజు గౌరయిపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రోగ్రాం లో భాగంగా గ్రామములో టీవీ ముక్తభారత్ అభియాన్ ఫేస్ -2.0, చేనేత కార్మికుల ఆరోగ్య భద్రత ఏర్పాటు చేయడం అయినది. ఈ క్యాంపును గ్రామ సర్పంచ్ కేషిరెడ్డి శోభ రాణి, ఉప సర్పంచ్ బింగి లక్ష్మిపతి ప్రారంభించారు. ఈ క్యాంపులో మొత్తం 157 మంది రోగులను పరీక్షించి వీరికి కావలసిన మందులను ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు వీరికి కావలసిన రక్త పరీక్షలు, తెమడ పరీక్షలు, ఎక్స్ రే వంటివి కూడా చేయడం జరిగినది ఇందులో ఎక్స్ రే పరీక్ష 157 మందికి తెమడ పరీక్ష 12 మందికి రక్త పరీక్షలు 30, ఎముకల పరీక్షలు 56, జనరల్ ఫిజిషియన్ 38 మందికి, కంటి పరీక్షలు 63 చేయడం జరిగినది. ఈ క్యాంపులో ఎన్ టి ఈ పి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ పావని గౌరయిపల్ల ఏ ఏ ఎం సెంటర్ డాక్టర్ శ్రవణ్, స్పెషలిస్ట్ డాక్టర్ రమేష్ ఆర్థో, డాక్టర్ సోనాలి కంటి నిపుణులు, డాక్టర్ కీరణ్మయి జనరల్ ఫిజిషియన్ . టి.బి టీం నటేష్,మానస, జ్యోతి, సూపర్వైజర్ కే హేమలత, శ్రీధర్ రెడ్డి ల్యాబ్ టెక్నీషియన్, వైద్య సిబ్బంది, ఆశలు పాల్గొనడం జరిగినది.

### మంత్రి ఉత్తం దంపతులను

## విమర్శించే అర్హత హరీష్ రావుకు లేదు

– కాంగ్రెస్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ



**కోదాడ మే 8 (సాక్ష్యం)** మంత్రి ఉత్తం దంపతులను విమర్శించే అర్హత హరీష్ రావుకు లేదని ఉమ్మడి నల్గొండ జిల్లా మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన కోదాడలో మాట్లాడుతూ హుజూర్నగర్ కోదాడ నియోజక వర్గాల అభివృద్ధికి 783 కోట్ల రూపాయలతో బీటీ రోడ్లు బ్రిడ్జిలు భవనాలు నిర్మాణానికి మరియు ఆధునికరణకు కేటాయించడం జరిగిందని ఎవరో రాసి ఇచ్చిన స్క్రిప్టును చదవడం కాదని క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి మాట్లాడాలని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు 10 సంవత్సరాలలో మీరు చేసిన న్యాయం ఏమిటని ప్రశ్నించారు. ఉత్తంకుమార్ రెడ్డిని గాని పద్మావతిని గాని విమర్శించే ముందు మీరు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితమ్మ అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుడు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి లేకుండా సమావేశం నిర్వహించడం లో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. 3056 కోట్లతో హుజూర్నగర్ మరియు కోదాడ నియోజక వర్గాలలో వివిధ స్థాయిలలో ఎత్తిపోతల పథకాల నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఉత్తం దంపతులను విమర్శించే ముందల మీ స్థాయి ఏమిటో తెలుసుకోవాలని అన్నారు .

### ముదిరాజ్ సమస్యల పరిష్కారానికి

## చర్యలు తీసుకోవాలి: సీఎంకు సంజీవ్ ముదిరాజ్ విజ్ఞప్తి



**మహబూబ్ నగర్, మే 8 ( సాక్ష్యం బ్యూరో )** రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞనేశ్వర్ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ను కలిసి ముదిరాజ్ సామాజిక వర్గానికి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం బీసీ–డీ కేటగిరిలో సీరియల్ నంబర్ 19లో ఉన్న ముదిరాజ్ వర్గాన్ని బీసీ–ఏ కేటగిరిలోకి మార్చాలని కోరారు. దీంతో ముదిరాజ్ యువతకు విద్య, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలలో మరిన్ని అవకాశాలు లభిస్తాయని, సామాజిక న్యాయం మరింత బలపడుతుందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు సంజీవ్ ముదిరాజ్ తెలిపారు. ప్రధాన కార్యదర్శి శేషాద్రిని ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, ఎలాంటి న్యాయపరమైన లేదా పరిపాలనా ఇబ్బందులు లేకుండా సమస్య పరిష్కారానికి మార్గాలను అధ్యయనం చేయాలని ఆదేశించినట్లు వెల్లడించారు. అదే విధంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి కొండా సురేఖ, మంత్రి శ్రీహరిలతో కలిసి బీసీ కమిషన్‌తో చర్చించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సీఎం సూచించినట్లు తెలిపారు. ఇదే అంశంపై వివిధ రాజకీయ పార్టీల నేతలతో కూడా చర్చించాలని, ముఖ్యంగా కసాని జ్ఞనేశ్వర్, ఈటెల రాజేందర్, బండ ప్రకాశ్‌లతో సంప్రదింపులు జరిపి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎం సూచించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రతినిధి బృందంలో హైదరాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిత్, టీపీసీసీ కార్యదర్శి వెంకటేశ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు అండగా పశు వైద్య శిబిరాలు





**మాడుగులపల్లి మే 8 సాక్ష్యం;** పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మాడుగులపల్లి మండల కేంద్రంలోని పశు వైద్యశాల లో ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పశు వైద్య శిబిరం,మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పశు సంవర్ధక శాఖ నల్గొండ జెడి డాక్టర్ జి.వి రమేష్,ఏడి డాక్టర్ జె వెంకట్ రెడ్డి, సర్పంచ్ ఆరూరి నరేష్,లు పాల్గొన్నారు.పశు వైద్య శిబిరంలో 52 గేదెలకు పలు రకాల వ్యాధులను గుర్తించి వాటికి సంబంధించిన వైద్యాన్ని అందించారు.30 మేలు జాతి దూడల ప్రదర్శన చేశారు.దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్, పాములపాడు పశు వైద్యాధికారి డాక్టర్ విక్రమ్ రెడ్డి,,ఉప సర్పంచ్ మల్లెపల్లి వెంకన్న, గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీనివాస్, గోపాలమిత్ర శోభన్ రెడ్డి నరేందర్,శ్రీలత జేవివో, జయమ్మ మహబూబ్ వ్యాక్సినేటర్లు వినోద్,రాకేష్ పాడి రైతులు మల్లారెడ్డి, ఆవుల బుచ్చయ్య, కర్ణం రమేష్, కట్టా ముక్తా రెడ్డి, బచ్చి రెడ్డి,ఉరిబింది రాములు, నాగరాజు, ప్రభాకర్, కాలగోని బాలయ్య, సైదులు, ఏర్పుల నాగరాజు, భూపాల్ రెడ్డి గ్రామ ప్రజలు పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం

– అంతర్జాతీయ తలసీమియా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య






**హనుమకొండ 8 మే (సాక్ష్యం)** హనుమకొండ రెడ్ క్రాస్ భవన్‌లో ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం అంతర్జాతీయ తలసీమియా దినోత్సవ వేడుకలకు వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డా. కడియం కావ్య ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను సందర్శించి అక్కడి వృద్ధులతో ముచ్చటిస్తూ, క్యారం బోర్డు ఆడి వారిలో ఉత్సాహం నింపారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ తలసీమియా వార్డును సందర్శించి చికిత్స పొందుతున్న చిన్నారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. అంతర్జాతీయ తలసీమియా దినోత్సవం సందర్భంగా తలసీమియా బాధితులకు పండ్లు పంపిణీ చేసి, వారికి రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలను అభినందించారు.రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనాంట్ చిత్రపటానికి డా. కడియం కావ్య పాలకవర్గ సభ్యులు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన 20 మంది కార్మికులకు కిచెన్ సెట్లు, బ్లాంకెట్లను పంపిణీ చేశారు. డా. కడియం కావ్య మాట్లాడుతూ హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ రక్తకేంద్రం, తలసేమియా కేంద్రం, జనరిక్ మెడికల్ షాప్ నిర్వహణలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రెడ్ క్రాస్ సేవలు ఎల్లప్పుడూ ముందుంటాయని, ప్రస్తుత వేసవి కాలంలో రక్తకేంద్రాల్లో రక్త కొరత అధికంగా ఉంటుందని, అదే సమయంలో అనేక మంది రోగులు నిరంతరం రక్తంపై ఆధారపడి జీవిస్తున్నారని ముఖ్యంగా తలసీమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న వారికి తరచూ రక్త మార్పిడి అవసరమవుతుందని, వారికి రక్తం కేవలం అవసరం మాత్రమే కాకుండా ప్రాణాధారమని యువత, సేవా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు విస్తృతంగా రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్త కొరత లేకుండా చూడాలని పిలుపునిచ్చారు. రక్తదానంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హనుమకొండ రెడ్ క్రాస్ పాలకవర్గాన్ని అభినందించారు. తాను కూడా రెడ్ క్రాస్ సభ్యత్వం స్వీకరించి సంస్థ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్యను రెడ్ క్రాస్ పాలకవర్గం రెడ్ క్రాస్ క్యాప్, శాలువా, షీల్డ్‌లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, బిళ్ల రమణా రెడ్డి, భూపాలపల్లి రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, అశోక్ రెడ్డి, మాతా శిశు సంక్షేమ ప్రోగ్రామ్ అధికారిణి డాక్టర్ రుబీనా అఫ్రోజ్, రెడ్ క్రాస్ శాశ్వత సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జనగణన స్వీయ గణనకు

## మే 10 వరకు అవకాశం: మేయర్ మమత



**మహబూబ్‌నగర్, మే 8 ( సాక్ష్యం బ్యూరో)** జనగణన--2027లో భాగంగా స్వీయ గణన చేసుకునేందుకు ఈ నెల 10 వరకు మాత్రమే అవకాశం ఉందని, జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మేయర్ మమత పిలుపునిచ్చారు. స్వీయ జనగణనపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో శుక్రవారం ముఖ్య ప్రణాళిక అధికారి, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్టేడియం గ్రౌండ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన “జనగణన వాక్” కార్యక్రమాన్ని మేయర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జనగణన--2027లో భాగంగా ముందుగా స్వీయ గణన, గృహాల లెక్కింపు, అనంతరం జనగణన నిర్వహించనున్నట్లు తెలిపారు. గత నెల 26న ప్రారంభమైన స్వీయ గణన ఈ నెల 10తో ముగుస్తుందని చెప్పారు. ప్రజలు ఇంటి నుంచే మొబైల్ ఫోన్ ద్వారా 16 భాషల్లో స్వీయ గణన చేసుకునే సౌకర్యం ఉందని, ఇది చాలా సులభమని వివరించారు. ఈ నెల 11 నుంచి ఎన్యూమరేటర్లు ఇంటింటికీ తిరిగి హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ చేపడతారని తెలిపారు. దేశ ప్రణాళిక, భవిష్యత్ అభివృద్ధి, అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధికి జనగణన ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. జనగణనలో ఇచ్చే వివరాలు కేవలం జనాభా లెక్కల కోసమే ఉపయోగిస్తారని, ఇతర అవసరాలకు వినియోగించబోరని స్పష్టం చేశారు. కుటుంబానికి ఒక ఎన్యుమరేషన్ ఐడి వస్తుందని, దీని ద్వారా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని తెలిపారు. ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన పెంచేందుకే “జనగణన వాక్” నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు కేవలం 10 నిమిషాల సమయం కేటాయించి సెల్‌ఫోన్ ద్వారానే స్వీయ గణన పూర్తి చేయవచ్చన్నారు. అవకాశం మరో రెండు రోజులు మాత్రమే ఉన్నందున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా స్వీయ గణన చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ రామానుజుల రెడ్డి, జిల్లా క్రీడలు యువజన సర్వీసుల అధికారి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు చేపల పెంపకంపై అవగాహన సదస్సు



**మహబూబ్‌నగర్, మే 8 ( సాక్ష్యం బ్యూరో )** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో మత్స్యకార సహకార సంఘాల సభ్యులకు చేపల పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకురాలు రాధ రోహిణి మాట్లాడుతూ చెరువుల్లో కలుపు మొక్కలను తొలగించడం, పరిశుభ్రత పాటించడం, నీటి నాణ్యతను కాపాడడం ద్వారా చేపల ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. చేపలలో వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే మత్స్యశాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు.మత్స్యశాఖ అధికారులు శాస్త్రీయ విధానాలతో చేపల పెంపకం, నాణ్యమైన చేప పిల్లల వినియోగం, మిశ్రమ చేపల పెంపకం, కేజ్ కల్చర్ విధానాలపై సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ పద్ధతుల ద్వారా అధిక దిగుబడితో పాటు ఆదాయం పెంచుకోవచ్చని వివరించారు. సదస్సుకు వివిధ మండలాల మత్స్యకార సహకార సంఘాల సభ్యులు, రైతులు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జి గొనెల శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి. వెంకటేష్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె. వేణుగోపాల్, ఫిషరీస్ శాస్త్రవేత్తలు జి. గణేష్, శేఖర్, జి. గంగారాం, మత్స్యశాఖ క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేనెలలో ఎండల తీవ్రతపై వాతావరణ శాఖ కీలక అప్ డేట్

**హైదరాబాద్ మే 8 ( సాక్ష్యం )** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మే నెలలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. మే నెల మొదటి వారంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రెండు వారాలు డేంజర్ అని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. పగటి వేళ బయటకు రావడానికి కూడా ప్రజలు భయపడి పోతున్నారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. దాదాపు నలభై ఐదు డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అయితే అదే సమయంలో సాయంత్రం వేళ వానలు పడుతున్నాయి. అకాల వానలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నట్లుండి వర్షాలు పడుతుండటంతో ధాన్యం తడిసిపోవడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. నలభై ఐదు డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మాడిపోయే ఎండలతో పాటు వానలు కూడా పడుతాయని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. కర్ణాటక నుంచి వస్తున్న ఉపరితల ద్రోణి ప్రభావంతో అకాల వర్షాలు పడుతున్నాయని చెబుతున్నారు. మరొకవైపు వేడిగాలుల ఉధృతి మరింత పెరిగింది. దక్షిణ కోస్తా, ఉత్తర కోస్తా ప్రాంతంలో తేలిక పాటి వానల లేదా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని వాతావరణ శాఖ వెల్లడించింది. గంటకు నలభై నుంచి యాభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రాయలసీమలోనూ అక్కడక్కడ వానలు పడతాయని తెలిపింది.తెలంగాణలోనూ ఇప్పటికే ఎండలు దంచి కొడుతున్నాయి. అదే సమయంలో అకాల వర్షం కూడా రైతులను నిలువునా ముంచేస్తుంది. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో నిన్న కురిసిన భారీ వర్షానికి ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. దీంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. అయితే ఇదే సమయంలో పగటి వేళ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఈరోజు రేపు కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు, ముప్పయి నుంచి నలభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

## బెంగాల్ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి



**హైదరాబాద్ మే 8 ( సాక్ష్యం )** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ఎన్నికయ్యారు. బీజేపీ శాసనసభ పక్షం ఈ మేరకు సువేందు అధికారిని తమ నాయకుడిగా ఎన్నుకుంది. బెంగాల్ లో బీజేపీ తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం రేపు చేయనున్నారు. 1990లో రాజకీయాల్లోకి వచ్చిన సువేందు అధికారి తర్వాత తృణమూల్ కాంగ్రెస్ లో చేరారు. 2009, 2014 ఎన్నికల్లో బెంగాల్ లో పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారు. అనంతరం టీఎంసీ నుంచి బయటకు వచ్చి బీజేపీలో చేరారు. మమత బెనర్జీ పై పోటీ చేశారు. పశ్చిమ బెంగాల్ లో ఇద్దరికి ఉప ముఖ్యమంత్రి పదవులు ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. సువేందు అధికారి 2021 నుండి పశ్చిమ బెంగాల్ శాసనసభలో భారతీయ జనతా పార్టీతరపున ప్రతిపక్ష నాయకుడిగా పని చేస్తున్నారు. గతంలో తృణమూల్ కాంగ్రెస్ లో కీలక నేతగా, రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు

## నిబద్ధతతో పనిచేయాలి

వరంగల్ పోలీస్ కమిషనర్



**హనుమకొండ 8 మే (సాక్ష్యం)** నిబద్ధతతో ప్రజలకు సేవలందిస్తూ పోలీస్ శాఖకు పేరు ప్రతిష్ట తీసుకరావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. శాయంపేట నూతన సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సుధాకర్ రెడ్డి శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. దిగువ స్థాయి అధికారులు, సిబ్బందు పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని సీపీ తెలిపారు.



# ఓటముల నుంచి లక్నోకు భారీ ఊరట

ఓటముల్లో రికార్డులు నమోదు చేసిన లక్నో సూపర్ జియాంట్స్ అద్భుతం చేసింది. టాప్‌లో ఉన్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు భారీ షాక్ ఇచ్చింది. ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన పంత్ సేన మ్యాచ్‌ను సొంతం చేసుకుని వరుస ఓటములకు బ్రేక్ ఇచ్చింది. తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో బెంగళూరు తీవ్రంగా శ్రమించినా ఓటమి నుంచి తప్పించుకోలేకపోయింది. 9 పరుగుల తేడాతో లక్నో విజయం సాధించి హ్యాట్రిక్ ఓటముల నుంచి ఊరట పొందింది.పలుమార్లు వర్షం అంతరాయంతో ఆలస్యంగా జరిగిన ఈ మ్యాచ్‌ను 19 ఓవర్లకు కుదించగా.. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జియాంట్స్ 3 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. మిచెల్ మార్ష్ అద్భుతమైన సెంచరీతో అద్భుతం చేయగా.. అర్షిన్ కులకర్ణి 17 పరుగులు నమోదు చేశాడు. వర్షం పడినా.. పిచ్ ఎలా మారినా కూడా మార్ష్ మాత్రం చెలరేగి ఆడాడు. 56 బంతుల్లో 111 పరుగులు చేసి దుమ్మురేపగా.. వాటిలో 9 బౌండరీలు, 9 సిక్సర్లు బాదాడు. నికోలస్ పూరన్ 38, కెప్టెన్ రిషబ్ పంత్ 32 పరుగులతో రాణించి ప్రత్యర్థికి భారీ స్కోర్‌ను లక్ష్యం విధించారు. లక్నో స్కోర్‌ను కట్టడి చేయడంలో బెంగళూరు బౌలర్లు కొంత తడబడ్డారు. జోష్ హేజిల్‌వుడ్, కృనాల్ పాండ్యా, రసిక్ సలామ్ తలా ఒక్కో వికెట్ తీయగా.. మిగతా బౌలర్లు వికెట్ పడగొట్టడంలో విఫలమయ్యారు.టాపార్డర్ చేతులెత్తేసిన వేళ మిడిలార్డర్ గొప్పగా పోరాడంతో 19 ఓవర్లకు 6 వికెట్లు కోల్పోయిన బెంగళూరు 7 పరుగుల స్వల్ప తేడాతో మ్యాచ్‌ను చేజార్చుకుంది. జాకోబ్ బెతెల్ 4 పరుగులకు ఔటవగా.. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ డకౌట్ అవడంతో బెంగళూరు కష్టాల్లో పడింది. ఓపెనర్లు వెనుదిరిగిన వేళ దేవదత్ పడిక్కల్, కెప్టెన్ రజత్ పాటిదార్ అద్భుతంగా ఆడి స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. పడిక్కల్ 34 పరుగులతో రాణించగా.. రజత్ 31 బంతుల్లో 61 స్కోర్ చేసి సత్తా చాటాడు. జితేశ్ శర్మ ఒక్క పరుగు మాత్రమే చేయగా.. టిమ్ డేవిడ్ గొప్పగా పోరాడి 40 పరుగులు తీశాడు. విజయం కోసం కృనాల్ పాండ్యా (28బి), రొమారియో షెఫర్డ్ (23బి) ఆఖరి బంతి వరకు పోరాటం చేశారు. ఒక దశలో గెలిచేస్తారనుకున్న సమయంలో బౌలర్లు కట్టడి చేయడంతో పరుగులు రాలేకపోయాయి. ఫలితంగా బెంగళూరు మ్యాచ్‌ను కోల్పోవాల్సి వచ్చింది. లక్నో బౌలర్లు ప్రారంభంలో అద్భుతంగా బౌలింగ్ చేయగా.. తర్వాత దాన్ని కొనసాగించలేకపోయారు.యువ బౌలర్ ప్రిన్స్ యాదవ్ అద్భుతంగా బంతులు వేసి కీలకమైన మూడు వికెట్లు తీశాడు. షాబాజ్ అహ్మద్ రెండు వికెట్లతో సత్తా చాటగా.. సీనియర్ బౌలర్ షమీ ఒక వికెట్ తీశాడు. వరుస వికెట్లు తీసిన అనంతరం మిగతా వికెట్లు తీయడంలో తడబడడమే కాకుండా స్కోర్‌ను కూడా నియంత్రించలేకపోయారు. ఫలితంగా ఓవర్లన్నీ ముగిసేవరకు మ్యాచ్ ఫలితం దోబుచులాడింది. కానీ ఆఖరి బంతికి ఊరటనిచ్చేలా మ్యాచ్ జరిగింది. డబుల్ హ్యాట్రిక్ ఓటముల తర్వాత లక్నో సూపర్ జియాంట్స్ కీలక మ్యాచ్‌లో విజయం సాధించింది. పది మ్యాచ్‌లు ఆడిన లక్నో మూడు విజయాలు, 7 ఓటములు చవిచూసింది. బెంగళూరుతో మ్యాచ్‌లో గెలిచి రెండు పాయింట్లు ఖాతాలో వేసుకున్నా పాయింట్ల పట్టికలో చివరి స్థానంలోనే లక్నో కొనసాగుతోంది. ఇక బెంగళూరు జట్టు వరుసగా రెండో ఓటమి సాధించగా.. ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడి ఆరు విజయాలు, నాలుగు ఓడిపోయింది. ఓడిపోయినా కూడా పాయింట్ల పట్టికలో టాప్ 3లోనే బెంగళూరు కొనసాగుతోంది.

# ఐపీఎల్ ఫ్రాంచైజీలకు బీసీసీఐ హెచ్చరిక

ప్రపంచంలోనే అత్యంత క్రేజ్ ఉన్న క్రికెట్ లీగ్ ఐపీఎల్‌లో ఇప్పుడు ఒక కొత్త చర్చ మొదలైంది. గ్రౌండ్‌లో ఆట కంటే కూడా ఆటగాళ్ల క్రమశిక్షణ పైనే ఇప్పుడు అందరి దృష్టి పడింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో జరిగిన కొన్ని సంఘటనలు బీసీసీఐని ఆలోచనలో పడేశాయి. డ్రెస్సింగ్ రూమ్‌లో వేపింగ్ చేయడం నుంచి డగౌట్‌లో ఫోన్లు వాడటం వరకు రకరకాల ఉల్లంఘనలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలోనే బోర్డు ఇప్పుడు చాలా కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించుకుంది. దీనికోసం అన్ని ఫ్రాంచైజీలకు ఒక సుదీర్ఘమైన హెచ్చరిక లెటర్ పంపింది. ఈ లేఖలో అన్నిటికంటే ముఖ్యమైంది హనీ ట్రాప్ వార్నింగ్. ఐపీఎల్ టోర్నీ జరుగుతున్నప్పుడు ప్లేయర్స్ టార్గెట్‌గా హనీ ట్రాప్స్ జరిగే అవకాశం ఉందని బీసీసీఐ వార్నింగ్ ఇచ్చింది. కొంత మంది ప్లేయర్స్ టీమ్ మేనేజర్లకు చెప్పకుండా హోటల్ రూమ్స్‌కు అనధికారిక వ్యక్తులను రానిస్తున్నట్లు బోర్డు దృష్టికి వచ్చింది. ఇది సెక్యూరిటీ పరంగా చాలా ప్రమాదకరమని, అందుకే ఇకపై ఎవరైనా గెస్ట్ రావాలి అంటే ఖచ్చితంగా గెస్ట్ అప్రూవల్ సిస్టమ్ ద్వారానే రావాలి అని బోర్డు రూల్ పెట్టింది. గెస్టుల వివరాలను ప్రతిరోజు రికార్డు చేయాలి అని టీమ్ మేనేజర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి.రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ డ్రెస్సింగ్ రూమ్‌లో వేపింగ్ చేస్తున్న వీడియో అప్పట్లో పెద్ద దుమారం రేపింది. ఈ విషయాన్ని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా లేఖలో ప్రస్తావించారు. డ్రెస్సింగ్ రూమ్స్‌లో, డగౌట్స్‌లో లేదా టీమ్ హోటల్స్‌లో వేప్స్, ఈ సిగరెట్లు వాడటంపై పూర్తిస్థాయిలో నిషేధం విధించారు. భారత చట్టాల ప్రకారం కూడా ఇది నేరమని, ఎవరైనా నిబంధనలు మీరితే కఠిన చర్యలు తప్పవని బోర్డు హెచ్చరించింది. క్రమశిక్షణ అనేది టీమ్ గౌరవానికి సంబంధించిన విషయమని, దీనిని అశ్రద్ధ చేయకూడదని స్పష్టం చేసింది.కేవలం ఆటగాళ్లకు మాత్రమే కాదు, టీమ్ యజమానులకు కూడా బీసీసీఐ కొన్ని ఆదేశాలు ఇచ్చింది. మ్యాచ్ లైవ్‌లో జరుగుతున్నప్పుడు యజమానులు ప్లేయర్స్ దగ్గరకు వెళ్లడం, వారిని హగ్ చేసుకోవడం లేదా ఫిజికల్‌గా ఇంటరాక్ట్ అవ్వడం వంటివి చేయకూడదు అని బోర్డు కోరింది. ఇలాంటి పనులు టీమ్ పరిస్థితులను దెబ్బతీస్తాయని సైకియా తన లేఖలో పేర్కొన్నారు. ప్లేయర్స్, మ్యాచ్ అఫీషియల్స్ ఉండే ఏరియా ప్రోటోకాల్స్‌ను యజమానులు ఖచ్చితంగా పాటించాలి అని, ఆటగాళ్లకు డిస్టర్బెన్స్ కలిగించకూడదు అని లేఖలో వివరించారు. చాలామంది ప్లేయర్స్, సపోర్ట్ స్టాఫ్ సెక్యూరిటీ ఆఫీసర్లకు చెప్పకుండా హోటల్ నుంచి బయటకు వెళ్తున్నట్లు బీసీసీఐ గమనించింది. ఇలా ఇష్టం వచ్చిన టైమ్‌లో హోటల్ దాటి బయటకు వెళ్లడంపై బోర్డు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక నుంచి టీమ్ హోటల్ వదిలి వెళ్లే ప్రతిసారి మూవ్‌మెంట్ లాగ్‌లో ఎంట్రీ ఇవ్వాలి అని చెప్పింది. సెక్యూరిటీ లియాజన్ ఆఫీసర్ లేదా టీమ్ ఇంటిగ్రిటీ ఆఫీసర్‌కు ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా ఎక్కడికి వెళ్లకూడదు అని రూల్ పెట్టింది. ఇది ప్లేయర్స్ సేఫ్టీకి చాలా ముఖ్యమని బోర్డు భావిస్తోంది. ఈ కొత్త నిబంధనలను అమలు చేయడంలో టీమ్ మేనేజర్లదే కీలక పాత్ర అని బీసీసీఐ స్పష్టం చేసింది. ఈ అడ్వైజరీ అందిన 48 గంటల్లోపు ప్రతి టీమ్ మేనేజర్ తన ప్లేయర్లకు, సపోర్ట్ స్టాఫ్‌కు ఈ విషయాలపై క్లారిటీ ఇవ్వాలి. ప్రతి ప్లేయర్ నుంచి ఈ రూల్స్ అర్థం అయ్యాయి అని రిటన్ లెటర్ తీసుకోవాలి అని బోర్డు కోరింది. అలాగే నిబంధనల అమలుపై బోర్డు ఎప్పుడైనా ఆడిట్ లేదా ఇన్‌స్పెక్షన్ చేసే అవకాశం ఉందని కూడా హెచ్చరించింది. ఎక్కడైనా లోపాలు కనిపిస్తే ఫ్రాంచైజీలపై కూడా చర్యలు తీసుకుంటాం అని తెలిపింది. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎలాంటి పర్యవసానాలు ఉంటాయో కూడా బీసీసీఐ ముందే క్లారిటీ ఇచ్చింది. ఎవరైనా రూల్స్ మీరితే నోటీసులు ఇవ్వడమే కాకుండా, భారీగా జరిమానాలు విధిస్తామని బోర్డు తెలిపింది. లీగ్ పేరు చెడగొట్టేలా ఎవరు ప్రవర్తించినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేసింది. ఐపీఎల్ పరువు కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని దేవజిత్ సైకియా తన లేఖలో గుర్తు చేశారు. నిబంధనల ప్రకారం కాకుండా అనధికారికంగా వ్యవహరిస్తే చట్టపరంగా కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.






## టీమిండియా టీ20 జట్టులో నాయకత్వ మార్పు!?

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) జాతీయ టీ20 జట్టులో కీలక నాయకత్వ మార్పుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో 2026 టీ20 ప్రపంచకప్ టైటిల్ టీమ్ఇండియా గెలిచినా.. తాజాగా ఐపీఎల్‌లో తాను ఫామ్ కోల్పోవడం వల్ల అతడ్ని ఆ బాధ్యతల నుంచి తప్పించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ సీనియర్ ఆటగాడు ఇటీవల బ్యాటింగ్‌లో విఫలమవుతుండటంతో సెలక్షన్ కమిటీ ఆందోళన చెందుతున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. జాతీయ మీడియా నివేదిక ప్రకారం.. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ, సూర్యకుమార్ ఇటీవల పరుగులు చేయకపోవడంతో అతడ్ని పక్కకి పెట్టాలని యోచిస్తున్నట్లు సమాచారం అందుతోంది. అతడి స్థానంలో టీ20 జట్టుకు కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేయాలని బీసీసీఐ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 తర్వాత జరిగే ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలకు అతడిని కెప్టెన్‌గా చేసే అవకాశం కూడా ఉంది. మరోవైపు సూర్యకుమార్ యాదవ్‌కు కెప్టెన్‌గా అద్భుతమైన రికార్డు ఉన్నప్పటికీ.. వ్యక్తిగత ప్రదర్శన క్షీణించింది. ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ తరఫున పది మ్యాచ్‌లలో అతను కేవలం 195 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అదే విధంగా ఈ టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ మణికట్టు సమస్యతో బాధపడుతున్నట్లు.. అసౌకర్యంగా బ్యాటింగ్ చేస్తున్నట్లు నివేదికలు తెలిపాయి. ఈ క్రమంలో శ్రేయస్ అయ్యర్ ఫామ్‌లో ఉండడం సహా కెప్టెన్‌గానూ రాణిస్తుండడం వల్ల అతడ్ని టీ20 జట్టులోకి తీసుకొనే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. పంజాబ్ కింగ్స్ ఆడిన తొలి ఏడు మ్యాచ్‌లలో ఆరు విజయాలు సాధించడంలో జట్టుకు నాయకత్వం వహించి, తొమ్మిది ఇన్నింగ్స్‌లలో 333 పరుగులు సాధించాడు. అయితే ఈసారి టీ20 జట్టులోకి కొత్తదనాన్ని తీసుకురావాలని సెలెక్టర్లు చూస్తున్న తరుణంలో, అయ్యర్ నాయకత్వ లక్షణాలు, ఇటీవలి నిలకడ అతడిని ఆ పదవికి ప్రధాన పోటీదారుగా నిలిపాయని సమాచారం. కానీ, సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి టీమ్ఇండియా ఒక్క టీ20ఐ సిరీస్‌లో కూడా ఓడిపోకపోవడం ఒక ఆసక్తికరమైన పరిస్థితిగా మిగిలిపోయింది. అయితే, ఇప్పుడు కేవలం బ్యాటర్‌గా అతని స్థానమే పరిశీలనలో ఉంది. మరోవైపు, శ్రేయస్ అయ్యర్ డిసెంబర్ 2023 నుండి ఏ టీ20 మ్యాచ్‌లోనూ ఆడలేదు. ఈ భారీ మార్పు రాబోయే 2028 ఒలింపిక్ క్రీడలపై ప్రభావం ఉంటుందని బీసీసీఐ సెలక్షన్ టీమ్ భావిస్తుంది.

# ఆర్‌సీబీ ఆటగాళ్లపై కోహ్లీ ఆగ్రహం!

ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుస విజయాలతో జోరు కనబర్చిన డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) అనూహ్యంగా చతికిలపడింది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. గురువారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన ఆర్‌సీబీ డీఎల్ఎస్ పద్ధతిన 9 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ పరాజయంతో డీలా పడిన ఆర్‌సీబీ ఆటగాళ్లతో ఆ జట్టు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రత్యేకంగా అడుగుపెట్టేటప్పుడు మీలో పూర్తిస్థాయి ఉత్సాహం, ఆట పట్ల అమితమైన ఇష్టాన్ని నేను చూడాలనుకుంటున్నాను. మైదానంలోకి వెళ్ళినప్పుడు ప్రత్యర్థి కంటే మన ఆట మీద మనకు పట్టు ఉండాలి. ఓటమి నేర్పిన పాఠంతో మరింత బలంగా తిరిగి రావాలి. మనం మన స్థాయికి తగ్గట్టు ఆడితే.. ఏ జట్టైనా మన ముందు తలవంచాల్సిందే. జెర్సీ రంగు ఏదైనా, మన పోరాట పటిమ ఒక్కటే కావాలి. పాయింట్స్ టేబుల్‌లో మనం మెరుగైన స్థానంలో




మాట్లాడాడు. లక్నోతో మ్యాచ్ అనంతరం ఆర్‌సీబీ డ్రెస్సింగ్ రూమ్‌లో తన పవర్‌ఫుల్ స్పీచ్‌తో వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచే ప్రయత్నం చేశాడు. గెలిచిన మ్యాచ్‌ల తరహాలో ఆటను ఆస్వాదించలేకపోవడంతోనే పరాజయాలను మూటగట్టుకున్నామని స్పష్టం చేశాడు. ప్రత్యర్థితో పనిలేకుండా ప్రతీ ఒక్కరు ఆటను ఆస్వాదించే ప్రయత్నం చేయాలని సూచించాడు. వరుస మ్యాచ్‌ల్లో ఓడినా పాయింట్స్ టేబుల్‌లో మెరుగైన స్థానంలో ఉన్నామని, ఈ ఓటమితో దిగులు చెందాల్సిన అవసరం లేదని తెలిపాడు. 'ఈ టోర్నీలో మనకి 6 విజయాలు ఎందుకు దక్కాయి? ఎందుకంటే మనం ఆటను ఆస్వాదించాం. మనం ఫలితం గురించి భయపడలేదు. కేవలం మన ఆటను మనం ఎంజాయ్ చేశాం. అదే మనల్ని గెలిపించింది. మనం కేవలం మన ప్రమాణాల గురించి మాత్రమే ఆలోచించాం తప్ప, ప్రత్యర్థి ఎవరనేది అస్సలు పట్టించుకోలేదు. అవతలి జట్టు జెర్సీ రంగు ఏదైనా సరే.. మళ్ళీ మైదానంలోకి ఉన్నాం. ఒక్క ఓటమితో కుంగిపోవాల్సిన అవసరం లేదు. మిగిలిన మ్యాచ్‌ల్లో గెలిచి ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలి.'అని తన సహచర ఆటగాళ్లకు విరాట్ కోహ్లీ సూచించాడు. ప్రస్తుతం ఆర్‌సీబీ 10 మ్యాచ్‌ల్లో 6 విజయాలు, 4 ఓటములతో పాయింట్స్ టేబుల్‌లో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఇంకా నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సింది. ఈ నాలుగు మ్యాచ్‌ల్లో రెండింటిని మెరుగైన రన్‌రేట్‌తో గెలిస్తే ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కుతుంది. మూడు గెలిస్తే రన్‌రేట్‌తో సంబంధం లేకుండా ప్లే ఆఫ్స్ చేరుతుంది. నాలుగు మ్యాచ్‌లకు నాలుగు గెలిస్తే.. టాప్-2 ప్లేస్ ఖరారు అవుతుంది. అయితే తమ తదుపరి నాలుగు మ్యాచ్‌ల్లో ముంబై ఇండియన్స్, కేకేఆర్, పంజాబ్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఆర్‌సీబీ తలపడనుంది. ప్రస్తుతం ఈ నాలుగు జట్లు సూపర్ ఫామ్‌లో ఉండటం.. తమ హోమ్ గ్రౌండ్‌లో ఒక్క మ్యాచ్ లేకపోవడం ఆర్‌సీబీని కలవరపెడుతోంది.

# టీమిండియాలోకి వైభవ్ ఎంట్రీ?

భారత క్రికెట్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా, ఏ నోట విన్నా ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ పేరే వినిపిస్తోంది. ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతూ పరుగుల వరద పారిస్తున్న ఈ టీనేజ్ సెన్సేషన్ గురించి టీమిండియా వెటరన్ బ్యాటర్ ఛతేశ్వర్ పుజారా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైభవ్ కేవలం టీ20లకే పరిమితం కాకుండా టెస్టు క్రికెట్ కూడా ఆడాలని, అప్పుడే ఒక ఆటగాడిగా పరిపూర్ణత వస్తుందని పుజారా అభిప్రాయపడ్డారు. కేవలం 15 ఏళ్ల వయసులోనే ఐపీఎల్ వంటి అతిపెద్ద లీగ్‌లో వైభవ్ సూర్యవంశీ అదరగొడుతున్నాడు. రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్.. ప్రస్తుత సీజన్‌లో ఆ జట్టు తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఇప్పటివరకు 10 ఇన్నింగ్స్‌ల్లో ఏకంగా 404 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. తన విధ్వంసకర బ్యాటింగ్‌తో భవిష్యత్తు టీమ్ ఇండియా స్టార్‌గా అవతరించాడు. వైభవ్ పెర్ఫార్మెన్స్ చూసి అతడిని వెంటనే టీమిండియా టీ20 జట్టులోకి తీసుకోవాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. అయితే పుజారా మాత్రం వైభవ్ టెస్టు క్రికెట్ ఆడాలని కోరుకుంటున్నారు. "వైభవ్ టీ20ల్లో అద్భుతంగా ఆడుతున్నాడు, అతడికి త్వరలోనే టీమిండియా పిలుపు వస్తుంది. కానీ టెస్టు క్రికెట్ అనేది ప్రతి యువ ఆటగాడి మనసులో ఉండాలి. ఒక ఆటగాడికి గౌరవం, పట్టుదల, టెక్నిక్ అనేవి టెస్టుల నుంచే వస్తాయి. సామర్థ్యం ఉంటే వైభవ్ కచ్చితంగా టెస్టుల్లో కూడా రాణించాలి" అని పుజారా పేర్కొన్నారు. టెస్టు క్రికెట్ గొప్పదే అయినప్పటికీ.. వైట్ బాల్ (పరిమిత ఓవర్ల) నిపుణులకు కూడా తమదైన ప్రాముఖ్యత ఉంటుందని పుజారా చెప్పారు. శ్రేయస్ అయ్యర్, వైభవ్ వంటి ఆటగాళ్లను వారి బలాబలాలకు అనుగుణంగా వాడుకోవాలని సూచించారు. వేర్వేరు ఫార్మాట్లకు వేర్వేరు ఆటగాళ్లను ఎంపిక చేసే విధానాన్ని ఆయన సమర్థించారు. దీనివల్ల ఆటగాళ్లపై ఒత్తిడి తగ్గడమే కాకుండా, ఆయా ఫార్మాట్లలో జట్టు మరింత బలంగా తయారవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. జియోస్టార్ సిటివి హిందీ ఫీడ్ నిపుణుడిగా తన కొత్త పాత్ర గురించి కూడా పుజారా ముచ్చటించారు. టీవీలో మ్యాచ్ విశ్లేషణ చేయడం ద్వారా అభిమానులకు ఆటలోని లోటుపాట్లను వివరించవచ్చని ఆయన చెప్పారు. ఆటగాడిగా తనకున్న అనుభవం ద్వారా ఫీల్డ్‌లో జరిగే పరిస్థితులు, టెక్నిక్, బౌలింగ్ వ్యూహాలను విడమర్చి చెప్పడం వల్ల కుర్రాళ్లకు కూడా ఆటపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఒక ఆటగాడు ఒక షాట్‌ను ఎలా ఆడాడు లేదా బౌలర్ ఏ యాంగిల్ వాడుతున్నాడు



సాక్ష్యం
CINEMA
హైదరాబాద్
శనివారం 09 మే 2026


# రాయవలస టీజర్ చాలా కనెక్టింగ్ గా ఉంది

## సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను: టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో ఆకాశ్ జగన్నాథ్

కార్తీక్ జయంతి ని హీరోగా పరిచయం చేస్తూ RaysuN ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ "రాయవలస". ఈ చిత్రాన్ని గోపీ కృష్ణ జె నిర్మించగా మహిళా దర్శకురాలు రాధిక జయంతి దర్శకత్వం వహించారు. "Love Tied by Fate" అనే ట్యాగ్‌లైన్ వస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ టీజర్ లాంచ్ చేశారు. యంగ్ హీరో ఆకాష్ జగన్నాథ్ ఈ వేడుకకు హాజరయ్యారు. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో ఆకాష్ జగన్నాథ్ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ టీజర్ చూసినప్పుడు చాలా హ్యాపీగా అనిపించింది. టీజర్ చాలా బాగుంది. కార్తీక్ హీరోగా, వాళ్ల అమ్మగారు డైరెక్టర్‌గా, వాళ్ల నాన్నగారు ప్రొడ్యూసర్‌గా ఉండడం చాలా క్రేజీగా అనిపించింది. రాధిక గారికి హ్యాట్సాఫ్. తనంత బాధ్యత తీసుకుని వాళ్ల అబ్బాయిని హీరోగా లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. వారు మరిన్ని మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. కార్తీక్ చాలా టాలెంటెడ్. యాక్టింగ్, సింగింగ్, ప్రొడక్షన్ ఇలా అన్ని విషయాల్లో తనకు పూర్తి అవగాహన ఉంది. ఈ సినిమాలో ఎన్నో విషయాలు తన దగ్గరుండి చూసుకున్నాడు. హీరోగా తనకి ఇది పెద్ద స్టెప్ అవ్వాలని కోరుకుంటున్నాను. శ్రీష స్క్రీన్‌పై చాలా అందంగా కనిపిస్తోంది. రవివర్మ గారు, అనిత గారు, అన్నపూర్ణమ్మ గారిని కలవడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా చాలా పెద్ద హిట్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. సినిమా బాగుంటే తెలుగు ఆడియన్స్ భుజాన వేసుకుని తీసుకెళ్తారు. ఈ సినిమా బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అందరికీ థాంక్యూ" అన్నారు. కేవల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.."అందరికీ నమస్కారం. ఈ సినిమా చాలా ప్రత్యేకంగా ఉంది. కార్తీక్‌ని వాళ్ల తల్లిదండ్రులే ప్రొడ్యూస్ చేస్తూ డైరెక్ట్ చేయడం విశేషం. తల్లి డైరెక్ట్ చేయడం, ఫాదర్ ప్రొడ్యూస్ చేయడం, కొడుకు హీరోగా చేయడం ఈ కాంబినేషన్ చాలా ప్రత్యేకంగా ఉంది. ఈ ముగ్గురూ ఒకే ఫ్యామిలీ కావడం వల్ల సినిమా ఇంకా ఈజీ అయింది. 11 ఏళ్లుగా వీళ్లు షార్ట్ ఫిలిమ్స్, మ్యూజిక్ వీడియోలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ ఇప్పుడు సినిమాతో వస్తున్నారు. ఇలాంటి క్వాలిటీని నేను గత పదిహేనేళ్లుగా ఏ ఎన్నారైలోనూ చూడలేదు. తప్పకుండా వాళ్లు పడిన కష్టానికి ఫలితం ఉంటుందని నమ్ముతున్నాను. హీరో కార్తీక్ మాట్లాడుతూ.."అందరికీ నమస్కారం. ఈ వేడుకకు అతిథులుగా వచ్చిన దామోదర్ ప్రసాద్ గారికి, ఆకాష్ గారికి ధన్యవాదాలు. మీడియా అందరికీ థాంక్స్. టీజర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా జరగడానికి కారణమైన మా అమ్మ, నాన్న, రాఖీ గారికి థాంక్యూ. సినిమా అంటే నాకు చిన్నప్పటి నుంచి ఒక ఎక్సైట్మెంట్. నేను నా జీవితంలో ప్రేమించింది సినిమానే. నేను చేయాలనుకున్నది సినిమానే. దానికి తోడ్పడిన మా అమ్మకి థాంక్యూ. నా డ్రీమ్‌ని తన డ్రీమ్‌గా మార్చుకుని ఈ సినిమా చేశారు. నాకు మా నాన్న హీరో. పిల్లల్ని సపోర్ట్ చేస్తూ ఇక్కడివరకు తీసుకొచ్చిన తల్లిదండ్రులందరికీ థాంక్యూ. 'రాయవలస' రియల్ లైఫ్ ఆధారంగా తీసుకున్న స్టోరీ. దానికి అందరూ కనెక్ట్ అవుతారని, ఆదరిస్తారని నమ్ముతున్నాను. మా ప్రమోషన్స్, కంటెంట్ నచ్చితే తప్పకుండా సపోర్ట్ చేయండి. రాజు–రాణి కథని మీరు అందరూ చూసి కనెక్ట్ అవుతారని కోరుకుంటున్నాను. ఇంటర్వెల్, క్లైమాక్స్ ఈ సినిమాకి హార్ట్. ఖచ్చితంగా మీకు నచ్చుతుంది. ఈ సినిమాకి పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు" అన్నారు. డైరెక్టర్ రాధిక జయంతి మాట్లాడుతూ.."అందరికీ నమస్కారం. ఈ వేడుకకు వచ్చిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈరోజు మా నాన్నగారు మన మధ్యలో లేరు. ఆయన ఎక్కడున్నా బ్లెస్సింగ్స్ మనతోనే ఉంటాయి. మంచి చెప్పాలనే ఆలోచన ఉండేది కానీ, మా అబ్బాయి ద్వారా నాకు ఈ అవకాశం వస్తుందని ఎప్పుడూ అనుకోలేదు. ఈ విషయంలో చాలా ఆనందంగా ఉంది. ఒక తల్లిగా కొడుకుని లాంచ్ చేయడం చాలా పెద్ద విషయం. నేను, కార్తీక్ ఫ్రెండ్స్‌లా ఉంటాం. కార్తీక్ చిన్నప్పటి నుంచే చాలా చురుకుగా ఉండేవాడు. సంగీతం నేర్చుకున్నాడు. చాలా స్టేజ్ పర్ఫార్మెన్స్‌లు ఇచ్చాడు. తనకి యాక్టింగ్ అంటే కూడా చాలా ప్యాషన్ ఉంది. నేను చేసిన 'మాయ' ఫిలింకి యూఎస్‌లో మంచి అప్లాజ్ వచ్చింది. సినిమా తీయాలనుకున్నప్పుడు చాలా కథలు విన్నాం. రాఖీ గారు చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. ఈ సందర్భంగా రాఖీకి థాంక్స్ చెప్తున్నాను. ఈ సినిమాతో 'రాయవలస' రాధికగా గుర్తింపు తెచ్చుకుంటానని నమ్మకం ఉంది. మా వారికి కథ నచ్చి ప్రొడ్యూస్ చేద్దామని చాలా ఎంకరేజ్ చేశారు. నా కలని, మా అబ్బాయి కలని నెరవేర్చడానికి మా వారు ఎంతగానో సపోర్ట్ చేశారు. మా టీమ్ మొత్తం అద్భుతమైన వర్క్ ఇచ్చారు. విజువల్స్, మ్యూజిక్ అన్నీ పర్ఫెక్ట్‌గా వచ్చాయి. ఇందులో ఐదు పాటలు ఉన్నాయి. అన్నీ కథకి తగ్గట్టుగానే ఉంటాయి. నటీనటులందరూ చాలా చక్కగా పర్ఫార్మ్ చేశారు. ఆకాష్ గారికి, దామోదర్ ప్రసాద్ గారికి థాంక్యూ. మా ఫస్ట్ లుక్‌ని బోయపాటి శ్రీను గారు లాంచ్ చేశారు. ఆయనకి ధన్యవాదాలు. తప్పకుండా ఈ సినిమాని అందరూ సపోర్ట్ చేసి విజయవంతం చేస్తారని కోరుకుంటున్నాను" అన్నారు. హీరోయిన్ శ్రీష మాట్లాడుతూ.."అందరికీ నమస్కారం. మమ్మల్ని సపోర్ట్ చేయడానికి వచ్చిన అందరికీ థాంక్యూ. ఇది మంచి విలేజ్ డ్రామా. చాలా కొత్త కథతో వస్తోంది. నన్ను ఈ సినిమాలో రాణి పాత్రలో నమ్మి ఈ అవకాశాన్ని ఇచ్చిన రాధిక గారికి ధన్యవాదాలు. మా అందరికీ చాలా సపోర్ట్ చేశారు. నాకు హీరోయిన్‌గా అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ఎప్పటికీ కృతజ్ఞతలు ఉంటాయి. కార్తీక్ మల్టీ టాలెంటెడ్. తనకి సింగింగ్, డాన్స్ ఇలా అన్ని టాలెంట్స్ ఉన్నాయి. తను గొప్ప స్థాయికి చేరుకుంటాడని నమ్మకం ఉంది. అందరూ సినిమాని ఆదరించి సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను" అన్నారు. అనిత చౌదరి మాట్లాడుతూ.."అందరికీ నమస్కారం. కార్తీక్ చిన్నప్పటి నుంచి యూఎస్‌లో పెరిగాడు. రాధిక ఎప్పటినుంచో నాకు తెలుసు. తను జాబ్ చేస్తూ షార్ట్ ఫిలిమ్స్, వెబ్ సిరీస్‌లు చేస్తూ ఇప్పుడు డైరెక్టర్‌గా వస్తున్నారు. ఇండస్ట్రీలో మహిళా దర్శకులు తక్కువ. ఇప్పుడు రాధిక రావడం చాలా ఆనందంగా ఉంది. ఇందులో నేను కార్తీక్ మదర్‌గా కనిపిస్తాను. చాలా అద్భుతమైన పాత్ర. తప్పకుండా ఈ సినిమాని మీ అందరూ ప్రోత్సహించాలని కోరుకుంటున్నాను" అన్నారు.





## కేవలం 4 గంటల్లోనే $100K ప్రీ-సేల్స్ తో నార్త్ అమెరికాలో ఆల్‌టైమ్ రికార్డ్ క్రియేట్ చేసిన రామ్ చరణ్ 'పెద్ది'

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ రూరల్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' థియేటర్లలోకి రాకముందే సంచలనాలు సృష్టిస్తోంది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ పాన్ ఇండియా చిత్రానికి నార్త్ అమెరికాలో అడ్వాన్స్ బుకింగ్స్ తుఫాన్‌లా దూసుకెళ్తున్నాయి. బుకింగ్స్ ప్రారంభమైన కేవలం నాలుగు గంటల్లోనే సినిమా 100K డాలర్ల మార్క్‌ను దాటేసి ఆల్‌టైమ్ రికార్డ్ నమోదు చేసింది. ట్రైలర్ కూడా విడుదల కాకముందే ఈ స్థాయి ఓపెనింగ్ రావడం సెన్సేషనల్ గా మారింది. రామ్ చరణ్ స్టార్ పవర్‌పై ప్రేక్షకులకు ఉన్న నమ్మకం, బుచ్చిబాబు స్టోరీ టెల్లింగ్ ప్రత్యేకత కలిసివచ్చి ఈ భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి. నార్త్ అమెరికా రిలీజ్ ప్రత్యంగిరా సినిమాస్ నిర్వహిస్తోంది. వారి రిలీజ్ ప్లానింగ్ కూడా భారీ స్థాయిలో ఉంది. నార్త్ అమెరికాతో పాటు శ్రీలంక, ఆస్ట్రేలియా, సింగపూర్ సహా పలు దేశాల్లో ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఇప్పటివరకు 'పెద్ది' నుంచి విడుదలైన రెండు పాటలు, రెండు గ్లింప్స్, పోస్టర్లు.. ప్రతి అప్డేట్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. రస్టిక్ మూడ్, రూరల్ బ్యాక్ డ్రాప్, రామ్ చరణ్ రగ్డ్ లుక్ అన్నీ సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. ఇప్పటికే ఫైనల్ చేసిన థియేట్రికల్ ట్రైలర్ విడుదలైతే ఈ హైప్ మరింత రెట్టింపు అవుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. 'పెద్ది' జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుండగా, జూన్ 3 నుంచే ప్రీమియర్ షోలు ప్రారంభం కానున్నాయి.

## త్రిష- విజయ్‌ల పెళ్లి అంటూ..వార్తలు చక్కర్లు

త్రిష కృష్ణన్. ప్రస్తుతం తమిళ్ ఇండస్ట్రీలోనే కాదు తెలుగు ఇండస్ట్రీలో కూడా ఈ పేరు మార్మోగిపోతోంది. ఒకప్పుడు సినిమాల ద్వారా గుర్తింపు తెచ్చుకున్న త్రిష.. ఇప్పుడు దళపతి విజయ్ తో ప్రేమాయణం నడిపిస్తోంది అనే వార్తల వలన గుర్తింపు తెచ్చుకొంటోంది. విజయ్ ఎన్నికల్లో గెలవడానికి ప్రధాన కారణం త్రిష అనే చెప్పుకొస్తోన్నారు. త్రిష కోసం విజయ్.. తన భార్య సంగీతకు విడాకులు ఇవ్వనున్నాడు. ఈ విషయాన్ని సంగీతనే అధికారికంగా తెలిపింది. ఎలక్షన్స్ ముందు విజయ్ – త్రిష రిలేషన్ ని తప్పు అన్నవాళ్ళే గెలిచాకా ఈ జంట పెళ్ళి చేసుకోవాలని కోరుకోవడం గమనార్హం. రికార్డ్ విజయాన్ని అందుకున్న విజయ్.. త్వరలోనే సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నాడు. ఇక దాని తరువాత త్రిషను ఆయన రెండో పెళ్ళి చేసుకుంటున్నాడని కోలీవుడ్ మీడియాలో కథనాలు వెల్లువెత్తుతున్నాయి. అధికారికంగా సంగీతతో విడాకులు తీసుకున్నాకా.. విజయ్, త్రిష మెడలో తాళి




కట్టనున్నాడట. 999 లో విజయ్, సంగీతను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఈ జంటకు ఇద్దరు పిల్లలు. ఇక త్రిష, విజయ్ జీవితంలోకి వచ్చాకా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. చాలాకాలంగా సంగీత, విజయ్ కి దూరంగా పిల్లలతో కలిసి ఉంటుంది. ఇక ఎన్నికల ముందు సంగీత.. తన భర్త నుంచి విడాకులు కావాలని కేసు వేయడం సంచలనంగా మారింది. తన భర్తకు వేరే నటితో ఎఫైర్ ఉందని, అందుకే అతని నుంచి విడాకులు కోరుకుంటున్నట్లు ఆమె తెలిపింది. ప్రస్తుతం విజయ్ – సంగీత విడాకుల కేసు ఫ్యామిలీ కోర్టులో ఉంది. అతి త్వరలోనే వీరి విడాకులు మంజూరు కానున్నాయని, ఆ తరువాత విజయ్– త్రిష పెళ్ళి చేసుకోబోతున్నారని అంటున్నారు.



## 'అనకాపల్లి' నుంచి తారక్ పొన్నప్ప, నందినీ రాయ్‌లు జంటగా దుమ్ములేపే మాస్ నంబర్ 'లబ్బరు బొమ్మ' సాంగ్ రిలీజ్

భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్ల మీద కంద్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కిన నిర్మిస్తున్న రా అండ్ రస్టిక్ చిత్రం 'అనకాపల్లి'. ఈ సినిమాకి ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహిస్తున్నారు. కంద్రేగుల కుమార్ రాజా కో ప్రొడ్యూసర్‌గా చేసిన ఈ మూవీలో విక్రమ్ సహిదేవ్, సంధ్య వశిష్ఠ జంటగా నటించారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లేని అందించడమే కాకుండా త్రినాథరావు నక్కి ఓ ముఖ్య పాత్రను కూడా పోషించారు. ఇప్పటికే సినిమాకు సంబంధించిన టీజర్‌ను, పాటల్ని రిలీజ్ చేసి అంచనాలు పెంచేశారు. తాజాగా 'అనకాపల్లి' నుంచి అదిరిపోయే మాస్ సాంగ్ ను రిలీజ్ చేశారు. 'లబ్బరు బొమ్మ' అంటూ సాగే ఈ ఐటం సాంగ్ అదిరిపోయిందని చెప్పుకోవచ్చు. ఇందులో తారక్ పొన్నప్ప స్టెప్పులు, నందినీ రాయ్ అందాలు ప్రేక్షకుల్ని కట్టి పడేసేలా ఉన్నాయి. ఇక రాంబాబు గోశాల సాహిత్యం ఎంతో ఫన్నీగా ఉండటంతో పాటుగా దేవ్ జంద్ క్యాచీ ట్యూన్ ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. ఇక శ్రీ కృష్ణ, సాహితీ చాగంటి గాత్రం మరింత స్పెషల్ అట్రాక్షన్ అని చెప్పుకోవచ్చు. యశ్ మాస్టర్ కొరియోగ్రఫీతో ఈ పాట మరింత ప్రత్యేకంగా మారింది. ఇప్పటికే 'అమ్మోరు దిగినాది' అనే పాట యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. ఇక ఈ 'లబ్బరు బొమ్మ' కూడా చార్ట్ బస్టర్‌గా నిలిచేలా ఉంది. మాస్ ఆడియెన్స్‌కి నచ్చే యాక్షన్ సీక్వెన్స్, యూత్ మెచ్చే లవ్ ట్రాక్, ఫ్యామిలీ ఆడియెన్స్‌కి కనెక్ట్ అయ్యే ఎమోషనల్ కంటెంట్‌తో ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఓటిటిలోకి వచ్చేస్తోన్న ధురంధర్-2

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన భారీ స్పై యాక్షన్ థ్రిల్లర్ ధురంధర్ 2 ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకున్న ఈ సినిమా డిజిటల్ విడుదల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, తాజాగా ఓటీటీ విడుదల తేదీపై స్పష్టత వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా అద్భుత వసూళ్లు సాధించి సంచలనం సృష్టించింది. ఇప్పుడు మే 15 నుంచి ఈ సినిమా ఓటీటీలో ప్రసారం కానుందని సినీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికర అంశం ఏమిటంటే.. 'ధురంధర్ 2' ఒకేసారి రెండు ప్రముఖ ఓటీటీ వేదికల్లో విడుదల కానుంది. భారతదేశంలో ఈ చిత్రం జియో హాట్‌స్టార్‌లో అందుబాటులోకి రానుండగా, విదేశీ ప్రేక్షకుల కోసం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ చేయనున్నారు. అంతేకాకుండా ఈ సినిమాను కేవలం హిందీలోనే కాకుండా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో కూడా విడుదల చేయనున్నారు. దీంతో దక్షిణాది ప్రేక్షకులు కూడా తమ భాషలో ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ను ఆస్వాదించే అవకాశం పొందుతున్నారు. మరో ప్రత్యేకత ఏమిటంటే.. థియేటర్లలో ప్రదర్శించిన సాధారణ వెర్షన్‌కు భిన్నంగా, ఓటీటీలో 'రా అండ్ అన్‌కట్' వెర్షన్‌ను విడుదల చేయనున్నట్లు సమాచారం. అంటే థియేటర్లలో చూపించని కొన్ని ప్రత్యేక సన్నివేశాలు కూడా ఓటీటీ వెర్షన్‌లో ఉండనున్నాయి. దీంతో అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది. 2025 చివర్లో విడుదలైన 'ధురంధర్' చిత్రానికి కొనసాగింపుగా వచ్చిన ఈ సీక్వెల్ మార్చి 19, 2026న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలైన మొదటి రోజు నుంచే అద్భుత స్పందన అందుకున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు నమోదు చేసింది. ప్రపంచవ్యాప్తంగా రూ.1800 కోట్లకు పైగా వసూళ్లు సాధించి భారతీయ సినీ చరిత్రలో అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాల్లో రెండో స్థానానికి చేరుకుంది. ఈ జాబితాలో మొదటి స్థానంలో 'దంగల్' కొనసాగుతుండగా, 'బాహుబలి 2'ను వెనక్కి నెట్టి 'ధురంధర్ 2' రెండో స్థానాన్ని దక్కించుకోవడం విశేషంగా మారింది. ఈ చిత్రాన్ని దర్శకుడు ఆదిత్య ధర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించారు. సినిమాలో సారా అర్జున్, అర్జున్ రాంపాల్, సంజయ్ దత్, మాధవన్ కీలక పాత్రల్లో నటించారు. భారీ యాక్షన్ సన్నివేశాలు, స్పై నేపథ్యం, ఉత్కంఠభరిత కథనం, అద్భుత విజువల్స్‌తో తెరకెక్కిన 'ధురంధర్ 2' ఓటీటీలో కూడా అదే స్థాయి స్పందన అందుకుంటుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.




Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/A2380